

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 23 నవంబరు 2022 బుధవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 271



7

అది భద్రత కాదు...

## జగన్‌రెడ్డి అభద్రత!

సీఎం సభల్లో ఆంక్షలపై చంద్రబాబు వ్యాఖ్య



5

బూతుల్లో వైసీపీ

## గిన్నిస్ రికార్డ్

టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమా



7

జగన్‌రెడ్డి సభల్లో యువతులపై

## దుశ్శాసన పర్వం

మాజీ మంత్రి పీతల సుజాత

# అపరిచితుడు



- దోన్ నియోజకవర్గంలో బుగ్గన బంధువులే రాబంధులు
- ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్‌లలో దేనినీ వదలకుండా దోపిడీ
- పెన్నా, తుంగభద్ర నదుల నుంచి పెద్దఎత్తున ఇసుక తరలింపు
- అక్రమ సంపాదనకోసం కొండలను పిండిచేసిన బంధుగణం
- అనంతపురం, కర్నూలు జిల్లాల్లో వందల ఎకరాల భూములు
- అదేమని ప్రశ్నించే గళాలపై తప్పుడు కేసులతో ఉక్కుపాదం
- రామంలా కన్పించే రాజేంద్రనాథ్ రెడ్డి నిజస్వరూపమే వేరు

4

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - కర్నూలు)

ఎంతో సౌమ్యంగా, చీమకు కూడా హాని తలపెట్టని మృధుస్వభావిగా కన్పించే ఆయనను చూస్తే ఆహా ఎంత మంచి మనిషి... ప్రతిపక్షాలకు పనేంలేదు... పాపం అంత మంచోడ్ని అనవసరం ఆడిపోసుకుంటున్నాయని లోపల మనిషి గురించి తెలియని జనం పొరబడుతుంటారు. కానీ... ఆయన వాస్తవ రూపం వేరు. ఒక్కమాటలో చెప్పాలంటే అపరిచితుడు సినిమా కథానాయకుడిలో ఉన్న లక్షణాలన్నీ ఇంచుమించుగా ఆయనలో కన్పిస్తాయి. పైకి ఎంతో సున్నితంగా రామం క్యారెక్టర్ ను తలపించే రీతిలో ఉండే ఆ నేత లోపల మనిషి మాత్రం అపరిచితుడే. నియోజకవర్గంలో తన వ్యతిరేకంగా మాట్లాడే ప్రతిపక్షనేతలు, ప్రజలకు పైకి కన్పించకుండా చుక్కలు చూపించే ఆ రాజకీయ రామం పేరు రాష్ట్ర ఆర్థిక మంత్రి, డోన్ శాసనసభ్యుడు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి. బుగ్గన గారి నిజస్వరూపాన్ని, ఆయనలో దాగిఉన్న లోపల మనిషిని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆయన చేసే అరాచకాలను మీ ముందుకు తెస్తోంది చైతన్యరథం.

వైసిపి నేతల బూతులు

## ఎస్పీ బాలు పాటలా?



- అప్పుడు లేవని నోరు ఇప్పుడెందుకు లేస్తోంది?
- వైసీపీ నేతలు, మంత్రులు పోలీసులను అవమానించినప్పుడు ఏమైపోయారు?
- సీఐడీ చీఫ్ సునీల్ అరాచకంపై ఎందుకు నోరెత్తలేదు?
- పోలీస్ సంఘాన్ని ప్రశ్నించిన టీడీపీ నేత వర్ల రామయ్య

6

# మహాపురుషుడి మైలురాళ్లు



## ఎన్.ఎ.టి.

1952లో నేషనల్ ఆర్ట్ థియేటర్ స్థాపించి పిచ్చి పుల్లయ్య చిత్రం ద్వారా మొదటి సారి చిత్ర నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టారు అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్థన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### B.Ed., D.Ed.లో కంప్యూటర్ శిక్షణ

దేశంలోనే మొదటిసారి బీఈడీ, డీఈడీ కోర్సులలో నాడే కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టారు మన చంద్రన్న

- టి.డి. జనార్థన్


అజ్ఞానాంధకారంలో
ప్రజలను ఉంచడం,
తెలివితేటలతో సమాజాన్ని
మోసం చేయడం
అధికారానికి ఆదర్శం కాదు.
#100YearsOfNTR #NTRLivesOn


ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
135
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
FAIL
ప్రభుత్వ ఉద్యోగులు
వి.ఆర్.ఒ, వి.ఆర్.ఎ జీతాల మరియు ఉద్యోగ సమస్యలు పరిష్కరిస్తాం.
నేడు
వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి ప్రభుత్వ ఉద్యోగులను నిర్వీర్యం చేశారు. వీఆర్ఏ, వీఆర్ఓలను గాలికొదిలేశారు.
ఉద్యోగులను నిట్టనిలువునా వంచించిన జగన్‌రెడ్డి

# అపరిచితుడు!

- డోన్ నియోజకవర్గంలో బుగ్గన బంధువులే రాబంధులు
- ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ లలో దేనినీ వదలకుండా దోపిడీ!
- పెన్నా, తుంగభద్ర నదుల నుంచి పెద్దఎత్తున ఇసుక తరలింపు
- అక్రమ సంపాదనకోసం కొండలను పిండిచేసిన బంధుగణం
- అనంతపురం, కర్నూలు జిల్లాల్లో వందల ఎకరాల భూములు
- అదేమని ప్రశ్నించే గళాలపై తప్పుడు కేసులతో ఉక్కుపాదం
- రామంలా కన్పించే రాజేంద్రనాథ్ రెడ్డి నిజస్వరూపమే వేరు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - కర్నూలు)

ఎంతో సౌమ్యంగా, చీమకు కూడా హాని తలపెట్టని మృధుస్వభావిగా కన్పించే ఆయనను చూస్తే అహా ఎంత మంచి మనిషి... ప్రతిపక్షాలకు పనేంలేదు... పాపం అంత మంచోడ్ని అనవసరం ఆడిపోసుకుంటున్నాయని లోపల మనిషి గురించి తెలియని జనం పొరబడుతుంటారు. కానీ... ఆయన వాస్తవ రూపం వేరు. ఒక్కమాటలో చెప్పాలంటే అపరిచితుడు సినిమా కథానాయకుడిలో ఉన్న లక్షణాలన్నీ ఇంచుమించుగా ఆయనలో కన్పిస్తాయి. పైకి ఎంతో సున్నితంగా రామం క్యారెక్టర్‌ను తలపించే రీతిలో ఉండే ఆ నేత లోపల మనిషి మాత్రం అపరిచితుడే.

నియోజకవర్గంలో తన వ్యతిరేకంగా మాట్లాడే ప్రతిపక్షనేతలు, ప్రజలకు పైకి కన్పించకుండా చుక్కలు చూపించే ఆ రాజకీయ రామం పేరు రాష్ట్ర ఆర్థిక మంత్రి, డోన్ శాసనసభ్యుడు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి. బుగ్గన గారి నిజస్వరూపాన్ని, ఆయనలో దాగి ఉన్న లోపల మనిషిని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆయన చేసే అరాచకాలను మీ ముందుకు తెస్తోంది చైతన్యరథం.

## మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అక్రమాలు

సత్యహరిశ్చంద్రుడికి తలదన్నే రీతిలో మీడియా ముందు నటిస్తూ బుగ్గన చెప్పే మాటలకు, నియోజకవర్గంలో ఆయన చేసే పనులకు పొంతనే ఉండదు. అందుకే ప్రతిపక్షాలు పిట్టకథల మంత్రిగా నామకరణం చేశాయి. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రకృతి వనరులను యథేచ్ఛగా కొల్లగొడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన 42నెలల్లో వందల కోట్లు ఆస్తులు కూడబెట్టారు మంత్రి బుగ్గన. తాను చేసే అరాచకాలు ఏమాత్రం బయట ప్రపంచానికి తెలియకుండా ఉండేలా చూసుకుంటూ తనదైన స్టైల్ లో ప్రత్యేక వ్యూహంతో ముందుకెళ్తున్నారు.



## యథేచ్ఛగా ఇసుక దోపిడీ!

నియోజకవర్గ పరిధిలోని పెన్నా, తుంగభద్ర నదుల్లో నిబంధనలకు విరుద్ధంగా రేయింబవళ్లు అక్రమ మైనింగ్ చేస్తూ ఇసుకను పెద్దఎత్తున కర్నాటకకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కర్నాటకలో లారీ ఇసుక లక్షన్నర వరకు పలుకుతుండగా, ప్రతిరోజూ ఇక్కడనుంచి వందలారీలకు పైగా ఇసుక పొరుగు రాష్ట్రానికి తరలిపోతోంది. ఈ వ్యవహారం మొత్తాన్ని బుగ్గన మేనల్లుడు గజేంద్రరెడ్డి పర్యవేక్షణలో కొనసాగుతోంది. కమలాపురం, దొరపల్లి, కొచ్చర్ల గ్రామాల సమీపంలో దొరికే ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలించే బాధ్యత ఎర్రగుంట్ల రమేష్‌రెడ్డికి అప్పగించారు. ఈ ఇసుక దందాతో నెలకు రూ.5 కోట్ల రూపాయలకు పైగా అపరిచితుడి ఖజానాకు చేరుతోంది.

## కొండలను కూడా మింగేశారు!

ప్రకృతిసిద్ధంగా ఏర్పడ్డ కొండలను కూడా బుగ్గన గారి బంధువుల దెబ్బకు మాయమయ్యాయి. భారీ ఎత్తున అక్రమ మైనింగ్ చేయడంద్వారా కొండలను నామరూపాల్లేకుండా చేశారు. ప్యాపిలి మండలంలో

## బంధువులే ఏజంట్లు!

ఎవరినో బినామీలుగా పెట్టుకుంటే వాటాల్లో తేడాలొస్తే ఇబ్బంది అని బంధువులనే ఏజంట్లుగా పెట్టుకున్నారు. నియోజకవర్గంలో మట్టి, గ్రావెల్ తరలించి తద్వారా వసూళ్ల బాధ్యతను మేనల్లుడు గజేంద్రనాథ్ రెడ్డికి అప్పగించారు. పెన్నానది, తుంగభద్ర నదుల నుంచి ఇసుక తరలించే బాధ్యతను సోదరుడు ఎర్రగుంట్ల రమేష్ రెడ్డికి, ప్రభుత్వ పనులుచేసే కాంట్రాక్టర్ల నుంచి కమిషన్ల వసూలు చేసే బాధ్యతను మరో సోదరుడు బుగ్గన హరనాథ్ రెడ్డికి అప్పగించారు. అదేవిధంగా నియోజకవర్గంలో అక్రమ లేఅవుట్లు, కబ్జాల బాధ్యతను తమ్ముడు చిట్టిరెడ్డికి, భూదందాలు సెటిల్మెంట్ల బాధ్యతను జడ్ పిటిసి సభ్యుడు శ్రీరామ్ రెడ్డికి అప్పగించారు. బార్లు, బెల్ట్ షాపుల నుంచి వసూళ్ల బాధ్యతను దూరపు బంధువు రాజశేఖర్ రెడ్డికి, డోన్ పట్టణంలో పేకాటక్లబ్బులు, మట్కాల నిర్వహణ బాధ్యతను కొండపేట దినేష్ గౌడ్, పోస్టల్ ప్రసాద్‌కు అప్పగించారు.

కస్తూరిబా పాఠశాల పక్కన బుగ్గన గ్యాంగ్ పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్‌కి పాల్పడ్డారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ రేయింబవళ్లు ట్రాక్టర్లతో, లారీలతో గ్రావెల్ తరలించారు. డోన్ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రామచంద్రుడుకు అక్రమ గ్రావెల్ తవ్వకాల ద్వారా వచ్చే డబ్బును లెక్కతప్పకుండా అప్పగించే బాధ్యతను అప్పగించారు. డోన్ రూరల్ మండలంలోని ఉంగరానిగుండ్ల పంచాయతీలో లక్ష్మంపల్లె కొండను పూర్తిగా మాయం చేశారు.

బుగ్గనగారి భూదాహం! 5లో

## కోవిడ్ మహమ్మారిని వదల్లేదు!

కోవిడ్ సమయంలో రోగులకు పరీక్షలు నిర్వహించడానికి ఇచ్చే కిట్లను కూడా మంత్రి సోదరుడు హరనాథ్‌రెడ్డి ఎండీగా ఉన్న కంపెనీకి అప్పగించారు. దీనిద్వారా రూ.70 కోట్లు చేతులు మారాయని సమాచారం. కిట్లు సరఫరాలో కూడా తప్పుడు లెక్కలు చూపించి అక్రమాలకు పాల్పడ్డారు. దీనిపై ఎటువంటి విచారణ జరగకుండా పిట్ట కథలు చెప్పి నిందితులను కాపాడారు. బదిలీలు, మైన్స్, సెటిల్‌మెంట్లు నుంచి డబ్బులు వసూలు చేసేందుకు ప్రతాపరెడ్డి అనే ఎంపీడీవోను స్థానిక పీఏగా పెట్టుకుని ప్రత్యేకమైన బాధ్యతలు అప్పగించారు. పైకి ఎంతో సౌమ్యంగా కన్పించే బుగ్గన పేరుచెబితే నియోజకవర్గంలో ప్రతిపక్షనాయకులు, స్థానిక ప్రజలు చిగురుటాకుల్లా వణికిపోతుంటారు. ఈయన అవినీతిపై ప్రశ్నించినా, కనీసం ప్రెస్ స్టేట్ మెంట్ ఇచ్చినా మరుసటి రోజు సంబంధిత నేతపై పోలీసులు ఏదోఒక కేసు బనాయించి తీసుకెళ్లిపోతుంటారు. కోర్టులో ప్రవేశపెట్టే వరకు బాధితుడు ఏంనేరం చేశారో కూడా పోలీసులు చెప్పరు. పోలీసులు మాట్లాడేమాటలు, వారు తీరు చూశాకే తమ అరెస్టు వెనుక పెద్ద తల ఉందని తెలుస్తుంది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి డోన్ నియోజకవర్గంలో ప్రతిపక్షనేతలపై మోపిన కేసులు చూస్తే బుగ్గనగారి నిజస్వరూపం తెలుస్తుంది. ఇటువంటి అపరిచితులను ప్రజాకోర్టులో నిలబెట్టడమే చైతన్యరథం వంతు. ప్రజాస్వామ్యయుతంగా ఆయనకు ఏవిధంగా బుద్ధి చెబుతారన్నది ప్రజాభీష్టం.

# అపరిచితుడు!

## బుగ్గనగారి భూదాహం!

అధికారికంగా ప్రకటించిన లెక్కల ప్రకారమే 162 ఎకరాలు బుగ్గన కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్నాయి. ఇవి కాకుండా హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఉన్న నివాస స్థలాలు, భవంతులు అదనం. కర్ణాటక, తమిళనాడులో 100 ఎకరాలకు పైగా భూములు బినామీల పేర్లతో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అనధికారికంగా బుగ్గన కుటుంబ సభ్యుల ఆధీనంలో ఒక్క డోన్ నియోజకవర్గంలోనే 700 ఎకరాలు పంట భూములున్నాయి. అనంతపురం జిల్లాలో బినామీ పేర్లతో మరో 300 ఎకరాల భూములు ఉన్నాయి. కర్నూలు జిల్లాలో 70ఎకరాల సున్నరాయి గనులు కేటాయించుకొని నిబంధనలను విరుద్ధంగా మైనింగ్ చేస్తూ కోట్లాదిరూపాయలు వెనకేసుకుంటున్నారు.

## ప్రభుత్వ భూమి కనిపిస్తే రాబంధులే!

డోన్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు ఎక్కడ కన్పించినా బుగ్గన బంధువులు రాబంధువుల్లా వాలిపోతారు. ఎమ్మార్వోలను బెదిరించడం, రికార్డు లను తారుమారు చేసి ప్రభుత్వ భూములను కైవసం చేసుకోవడం బుగ్గన బంధువులకు వెన్నతోపెట్టిన విద్య. ఇటీవల వీరి వత్తిళ్లకు తలొగ్గి అడ్డగోలుగా సంతకాలుచేసిన ప్యాపిలి మండలంలో ఒక వీఆర్‌వో, ఆర్ఐ ఉద్యోగాలు పోగొట్టుకున్నారు. ప్యాపిలి మండలంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి 10 ఎకరాల్లో వెంచర్ వేసి బోర్డు పెట్టి మరీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి రూ.20 కోట్లు దోచుకున్నారు. డోన్ మండలంలోని బూర్గుల గ్రామంలో సర్వే నెం.270లో 480 ఎకరాల ప్రభుత్వ భూమిని కొలివిగుండ్ల గ్రామానికి చెందిన వారి పేరుతో పాస్‌బుక్‌లు ఇప్పించి రూ.50 కోట్లు కొల్లగొట్టారు. ఈ తంతంగమంతా వెనుక ఉండి నడిపించేది నడిపించేది మంత్రి బుగ్గనే.

| వివరాలు | సర్వే నెం. | విస్తీర్ణం | విలువ |
|---|---|---|---|
| **పేరు : బుగ్గన** | | | |
| 1. బేతంచర్ల | 823, 824, 295/సి | 6 ఎ. | రూ.90 లక్షలు |
| 2. ఓర్వకల్లు | 409, 425, 426 | 15 ఎ. | రూ.3 కోట్లు |
| 3. రంగాపురం | 102 | 1 ఎ. | రూ.5 లక్షలు |
| 4. బనగానపల్లె | 31, 31/1, 193/1, 193/2 193/3, 30/1, 54 | 23 ఎ. | రూ.5 కోట్లు |
| 5. చెరువుపల్లి | 1/28, 1/28డి | 4 ఎ. | రూ.30 లక్షలు |
| 6. పుడిచర్ల | 374/2 | 4 ఎ. | రూ.28 లక్షలు |
| 7. తిమ్మాపూర్, కర్నాటక | 87/2, 88 34/2, 33/2 | 28 ఎ. | రూ.42 కోట్లు |
| 8. ముద్దాపూర్ బాల్‌కోట్,కర్నాటక | 63/1, 153/1 159/2 | 35 ఎ. | రూ.48 కోట్లు |
| 9. ఎండేగిరి కర్నాటక | 96/3 | 3 ఎ. | రూ.5 కోట్లు |
| **పేరు : బుగ్గన అర్జున్‌రెడ్డి** | | | |
| 1. కర్ణాటక, బగల్‌కోట్ | 157, 96/1, 96/2, 14/2, 16బి/7, 12/5, 12/6 | 43 ఎ. | రూ.83 కోట్లు |

# బూతుల్లో వైసీపీ గిన్నిస్ రికార్డ్

- బూతుల వర్సిటీ వీసీ జగన్‌రెడ్డి, రిజిస్ట్రార్ వీసారెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ కొడాలి నాని
- తన అసమర్థత తెలియకూడదనే బూతుల్ని నమ్ముకున్న జగన్
- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు



అమరావతి, నవంబరు 22(చైతన్యరథం): బూతుల విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అయిన జగన్‌రెడ్డి, నరసాపురం సభలో మాట్లాడుతూ తాను, తన పార్టీ వాళ్లంతా పత్తిత్తులు అయినట్లు కలరింగ్ ఇవ్వడానికి ప్రయత్నించాడని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. అధికారంలోకి వచ్చింది మొదలు, వైసీపీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు వల్లేవేసిన బూతుపురాణం గురించి మాటల్లో చెప్పలేమన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక, ప్రతి పక్షాలను, తప్పులను ఎత్తి చూపేవారిని, మీడియాపై వైసీపీ నేతలు బూతుల దండకం ఎత్తుతున్నారు. వారి బూతుల పంచాంగానికి ప్రజలు ముఖాల మీద ఉమ్మేస్తున్నారు. బూతులకు కేరాఫ్ అడ్రస్, బ్రాండ్ అంబాసిడర్ వైసీపీనే. బూతుల యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ జగన్‌రెడ్డి, రిజిస్ట్రార్ విజ యసాయిరెడ్డి. కొడాలి నానీ బూతుల కాలేజీకి ప్రిన్సిపాల్. మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేల బూతుబా గోతంపై జగన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతాడని ప్రశ్నిస్తున్నాం. అఖరికి అసెంబ్లీని కూడా బూతుల అడ్డాగా మార్చింది ఈ జగన్‌రెడ్డి, అతని పరివారం కాదా? (ముఖ్యమంత్రి సహా అధికారపార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, మంత్రుల బూతుల పురాణాల తాలూకా వీడియోలను బొండా ఉమ విలేకరులకు ప్రదర్శించారు)

75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో ఏనాడూ, ఎవరూ మాట్లాడని విధంగా బూతులు మాట్లాడింది జగన్‌రెడ్డి, వైసీపీ నేతలే.జగన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడే, ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబుని కాల్చిచంపాలి, ఉరితీయాలని ఇప్పుడు ఏం తెలియనట్లు నీతులు చెబుతున్నాడు. కొడాలి నాని, అంబటి రాంబాబు, మల్లాది విష్ణు, ప్రసన్నకుమార్‌రెడ్డి, పార్థసారథి, తమ్మినేని సీతారాం,రోజా, విజయసాయిరెడ్డి, ధర్మాన కృష్ణదాస్, అనిల్ యాదవ్, అసెంబ్లీకి తాగివెళ్లే మంత్రి జోగి రమేశ్ లాంటి ఉచ్ఛాగ్యాంగ్ భాష జగన్‌కు వినిపించ లేదా? ఎందుకూ పనికిరాని మల్లాది విష్ణు మాపార్టీ మహిళా నేతను దూషిస్తాడా? వైసీపీ ఎంపీ నందిగం సురేశ్, గోరంట్ల మాధవ్ బాగోతాలు జగన్‌రెడ్డికి తెలియవా? విజయసాయిరెడ్డి పచ్చిబూతుల్నే ట్వీట్ల రూపంలో ప్రజల్లోకి వదులుతుంటే ముఖ్యమంత్రి ఏం చేస్తున్నాడు? జోగి రమేశ్ తాగి,తనగూండాలతో ప్రతి పక్షనేత ఇంటిపైకి దాడికెళ్లాకే, జగన్ అతనికి మంత్రి పదవిచ్చాడు. ప్రజలందరూ గమనిస్తున్నా తనకేమీ తెలియనట్టు జగన్‌రెడ్డే 6నెలలకోసారి బయటకొచ్చి తనకుతానే క్లీన్ చిట్ ఇచ్చుకుంటున్నాడు. బూతుల్లో పుట్టి,వాటిలో పెరిగిన జగన్‌రెడ్డి గురివిందగింజలా టీడీపీపై దుష్ప్రచారంచేస్తుంటే చూస్తూ ఊరుకోం. బూతుల పోటీ పెడితే గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం వైసీపీ పొందుతుంది. తాను గతంలో కొడాలి నానీపై మాట్లాడి, తరువాత హుందాతనంగా ఆవ్యాఖ్యలను వెనక్కు తీసుకున్నాను. తన అవినీతి,అక్రమాలు, దోపిడీ, అసమర్థ పాలన ప్రజలకు తెలియకూడదనే జగన్‌రెడ్డి బూతో పాఖ్యానం చేయిస్తున్నాడు. జగన్‌రెడ్డి, ఆయన పార్టీ రాష్ట్రంలో ఎవరినీవదలకుండా బూతులతో దాడి చేస్తోంది. జగన్‌రెడ్డి నీచ, నీతిమాలిన రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు. నీచ,హత్యారాజకీయాలకు పెట్టింది పేరు వైఎ స్సార్ కాంగ్రెస్‌పార్టీనే అని బొండా ఉమా మండి పడ్డారు.

# వైసిపి నేతల బూతులు ఎస్పీ బాలు పాటలా?

- అప్పుడు లేవని నోరు ఇప్పుడెందుకు లేస్తోంది?
- వైసీసీ నేతలు, మంత్రులు పోలీసులను అవమానించినప్పుడు ఏమైపోయారు?
- సీఐడీ చీఫ్ సునీల్ అరాచకంపై ఎందుకు నోరెత్తలేదు?
- పోలీస్ సంఘాన్ని ప్రశ్నించిన టీడీపీ నేత వర్ల రామయ్య



అమరావతి, నవంబరు 22 (చైతన్యరథం): వైసిపి నేతల బూతులు ఎస్పీ బాలు పాటలా? అధికారపార్టీ నేతలు బూతుపురాణం వల్లె వేసినప్పుడు లేవని నోరు, ప్రతిపక్షం నోరుజారితే, దాన్ని ప్రతిపక్ష నేత ఖండించిన తర్వాత లేవడం వెనుక ఎవరున్నారు అని ఆంధ్రప్రదేశ్ పోలీసు సంక్షేమసంఘం నేతలను టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రశ్నిం చారు. మంగళగిరిలోనిపార్టీ జాతీయకార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరులసమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయనమాటలు యథాతథంగా... చట్టానికి కట్టుబడి ఉన్నామన్న అసోసియేషన్ పెద్దలు, చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్‌పై నోరు ఎందుకు మెదపలేదు. చట్టం ప్రకారమే పని చేస్తామని, రాజకీయ ఒత్తిళ్లకుతలొగ్గి పనిచేయ లేమని తీర్మానం చేసి, దాన్ని ముఖ్యమంత్రికి పంపే ధైర్యం ఉందా?.పోలీస్ అధికారులకు ఇబ్బంది కలిగి నప్పుడు,పోలీసుల సంక్షేమంపై స్పందించాల్సిన రాష్ట్రపోలీస్ అధికారులసంఘం,అధికారపార్టీకి నష్టంకలిగినప్పుడే స్పందించడం చూస్తుంటే జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కాపాడటానికి పడుతున్న తాపత్రయం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

రాజకీయాల్లో తలదూర్చి బలిపశువులు కావొద్దు పోలీసుల సంక్షేమం గురించి, వారి సాధకబాధకాల గురించి మాట్లాడాల్సిన అసోసియేషన్‌కు, రాజకీయాలెందుకు? రాజకీయాలు మేం చూసుకుంటాం. పోలీ సుల సంక్షేమాన్ని మీరుచూసుకోండని సదరు సంఘం పెద్దలకు సూచిస్తున్నాం. మాపార్టీ నాయకుడు చెంగల్రాయుడు తన ప్రాంతం లో కొంతమంది పోలీస్ అధికారులుపెడుతున్న ఇబ్బం దులు భరించలేక, కడుపు మండి ఒక మాట మాపార్టీ అంతర్గతసమావేశంలో తూలితే,అధ్యక్షస్థానంలో ఉన్న చంద్రబాబు దాన్ని వెంటనే ఖండించారు. పోలీస్ అధికారులకు ఇబ్బంది కలిగినప్పుడు,పోలీసులకు సమస్యలు ఉన్నప్పుడు వాటిపై స్పందించడానికే రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం ఏర్పాటైంది. మాపార్టీ నేత చెంగల్రాయుడి వ్యాఖ్యలపై టీడీపీ అధినేత చంద్రబాబు వెంటనే స్పందించి,ఆయన్ని మందలించారు. దీనిపై పోలీస్‌సంఘం రాజకీయం చేయడమేంటి? రాజకీయాల్లోని లోటుపాట్లు మీకు తెలియవు. ఐపీస్ అధికారుల సంఘం ఎందుకు స్పందించలేదు? అధికారం మారినప్పుడు మిమ్మల్ని బలిపశువుల్ని చేస్తారు. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకుని బలిపశువులుకావొద్దని సూచిస్తున్నాం.

### ప్రకాష్‌కు అన్యాయం జరిగినప్పుడు ఎక్కడున్నారు?

ప్రకాష్ అనే కానిస్టేబుల్ పోలీస్ శాఖకు, సిబ్బందికి రావాల్సిన వాటిపై ముఖ్యమంత్రికి విన్నవిస్తే, అతన్ని అన్యాయంగా సస్పెండ్ చేశారు. ఆనాడు అతనికి జరిగిన అన్యాయంపై పెగలని పోలీస్ అధికారుల సంఘం నోరు, ఇప్పుడెందుకు పెగిలింది? చిత్తూరు జిల్లా చంద్రగిరిలో పోలీస్‌శాఖ అధీనంలో ఉన్న స్థలాన్ని, వైసీపీ కార్యాలయ నిర్మాణానికి ఇస్తే, సంఘం ఎందుకు నోరెత్తలేదు? మీ పోలీసులు కొజ్జాలు అని చిత్తూరులో ఆమంచి కృష్ణమోహన్ అన్నప్పుడు పోలీస్ అసోసియేషన్ నోరు ఏమైంది? అతన్ని అరెస్ట్ చేసి స్టేషన్‌కు ఈడ్చుకురాలేదేం?

### సీఐడీ చీఫ్ పై నోరెత్తలేదు ఎందుకు?

చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తూ, అర్థరాత్రి అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న సీఐడీ చీఫ్ సునీల్ కుమార్‌పై పోలీస్ సంఘం నోరు పెగలదేం? సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్ చట్టబద్ధంగా వ్యవహరించడంలేదని పోలీస్ అసోసియేషన్ ఎందుకు అనలేకపోతోంది? చట్టానికి కట్టుబడి ఉన్నామంటున్న అసోసియేషన్ పెద్దలు, సీఐడీ విభాగం అరాచకాలపై నోరు కుట్టేసుకున్నారా? 65 ఏళ్ల రంగనాయకమ్మను పోలీస్‌స్టేషన్‌కు లాక్కెళ్లినప్పుడు అసోసియేషన్ పెద్దలైన వారినోరు పెగల్లేదేం? 75 సంవత్సరాల సీనియర్ జర్నలిస్ట్ కొల్లు అంకబాబుని అర్థరాత్రి అరెస్ట్‌చేసి, పోలీసులు బరబరా స్టేషన్‌కు ఈడ్చుకెళ్లినప్పుడు పోలీస్‌సంఘం పెద్దలనోరుపెగల్లేదేం? అధికారపార్టీకి, జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి నష్టం జరుగుతుందనే పోలీస్‌అసోసియేషన్ ఇప్పుడు బయటకు వచ్చిందా?అందుకే పోలీస్ అధికారుల సంఘం నోరు ఇప్పుడు పెగులుతుందా?మాజీ మంత్రి అచ్చెన్నాయుడు శస్త్రచికిత్సచేయించుకొని ఇంటిలో ఉంటే, అరెస్ట్ పేరుతో 10గంటలు డొక్కు వ్యానులో తిప్పినప్పుడు పోలీస్ అధికారుల సంఘం నోరు పెగల్లే దేం? ఆరుగురు దళితరైతులపై ఎస్సీ, ఎస్టీ కేసుపెట్టి, చేతులకు బేడీలువేసినప్పుడు పెగలని నోరు ఇప్పుడెందుకు పెగులుతోంది? "చట్టవ్యతిరేక పనులు మేం చేయం" అని మీసంఘం ఏనాడైనా ప్రభుత్వానికి చెప్పిందా?

### పోలీసులకు రావాల్సిన వాటిపై పోరాడండి

పోలీసుల సెలవుల గురించి, సెలవుల్ని నగదుగా మార్చుకోవడం గురించి, యూనిఫామ్ అలవెన్సుల గురించి, ఆగిపోయిన జీపీఎఫ్ నిధుల గురించి పెగలని నోరు ఇప్పుడే ఎందుకుపెగులుతోంది?ఎంత మంది డీఎస్పీలు, సీఐలు వీఆర్‌లో ఉన్నారో అసోసియేషన్ పెద్దలకు తెలియదా?దాని గురించి మాట్లాడరేం? ఒకే కులానికి పోస్టింగ్‌లు ఇస్తూ, 33మంది రెడ్లకే ప్రాధాన్యత ఇస్తే, అసోసియేషన్ నోరు తెరవలేదేం? చట్టానికి కట్టుబానిసలైతే స్పందించాలి కదా? మిమ్మల్ని బలిపశువుల్ని చేయడానికే అధికారపార్టీ కాగితాలిచ్చి మరీ మీతో మాట్లాడిస్తోంది.

### చట్టప్రకారం పనిచేస్తామని తీర్మానం చేయగలరా?

పోలీసులు ఒక వైసీపీ కార్పొరేటర్‌ని అరెస్ట్ చేసి, స్టేషన్‌లో పెట్టే స్థితిలోఉన్నారా? పోలీస్ అధికారులందరూ చట్టప్రకారమే పనిచేయాలనే తీర్మానం చేసే ధైర్యం పోలీస్ అసోసియేషన్‌కు ఉందా? తీర్మాన ప్రతులను డీజీపీకి,సునీల్‌కుమార్‌కు పంపించగలరా? సీఐడీ చేసే అరెస్ట్‌లపై అసోసియేషన్ పెద్దలు ఎందుకు మాట్లాడరు? అర్థరాత్రిళ్లు అరెస్ట్ చేయడమేంటి? పోలీస్ అసోసియేషన్ ఇప్పటికైనా మేల్కొని, సాటి సభ్యుల సంక్షేమానికి కట్టుబడాలి. చట్టప్రకారమే పోలీసులుపని చేయాలని తీర్మానంచేసి, దానికే కట్టుబడి ఉండాలని వర్ల రామయ్య డిమాండ్‌చేశారు.

## పోలీసులపై అధికార పక్షం దాడి, దూషణలు మీకు కనబడలేదా?

నెల్లూరు జిల్లాలో వైసీపీ ఎమ్మెల్యే సీఐ చొక్కా పట్టు కున్నప్పుడు అసోసియేషన్ అధ్యక్షుడు ఎందుకు నోరెత్త లేదు? కృష్ణా జిల్లాలో వైసీపీ ఎమ్మెల్యే పార్థసారధి పోలీ సులగు.. పగలగొడతా అన్నప్పుడు నోరెత్తలేదేం?వైసీపీ ఎమ్మెల్యే శ్రీదేవి, సీఐని పట్టుకొని "నా కాళ్లు పట్టుకుంటే నీకు పోస్టింగ్ ఇచ్చాను" అన్నప్పుడు పోలీస్ అసోసి యేషన్ నోరుఎందుకు పెగల్లేదు? అధికారపార్టీ ఎమ్మెల్యే సాక్షాత్తూ ఎస్పీని "నీ అంతుచూస్తా,నీ బతుకేంటో తేలుస్తా, నువ్వు ఐపీఎస్ ఆఫీసర్ వా? కాపీ కొట్టి వచ్చా వా"అంటే అసోసియేషన్ నోరు పెగల్లేదేం? ఆనాడు అసోసియేషన్ మూగబోయిందా? అధికారపార్టీ ఎంపీ కృష్ణలంక స్టేషన్‌లోని హెడ్‌కానిస్టేబుల్‌ను నెట్టేసి, ముద్దాయిలను బయటకు తీసుకెళ్లినప్పుడు పోలీస్ అసోసియేషన్ ఏంచేసింది? ఆఎంపీ చర్యను అసోసియేషన్ తప్పుపట్టిందా? నిన్నటికి నిన్న అదే ఎంపీ మనుషులు ఎస్ఈపీ అధికారుల్నిఅడ్డగించి, ఇసుక అక్రమరవాణా చేస్తున్న లారీనితీసుకెళ్తే,అసోసియేషన్ నోరుపెగల్లేదేం. మంత్రి రోజా పదిమందిలో ఒక సీఐని"ఆ సీఐ లం... కొడుకు"అంటే అసోసియేషన్‌కు వినిపించలేదా?అప్పు డు పెగలని నోరు, ఇప్పుడు పెగిలిందేం? సీఐ ఎదురు రొమ్ముపై చెయ్యేసి నెట్టి, మంత్రి సీదిరి అప్పలరాజు బూతుపురాణం విప్పినప్పుడు మీరుఎందుకుమాట్లాడలేదు?శ్రీకాకుళం జిల్లాలో సీఐ లలితను చెంపలు వాయించినప్పుడు పెగలని నోరు, ఇప్పుడు పెగులుతుందేం? తూర్పు గోదావరి జిల్లాలో ఒక ఎస్ఐ ఎవరుచెప్పారని శిరో ముండనం చేయించాడు? ఇసుక మాఫియాకు చెందిన వైసీపీ నేత కృష్ణమూర్తి చెబితేనే కదా ఆపని చేశారు. ఆపనిచేసిన ఎస్ఐ ఇప్పుడు ఎక్కడున్నాడు? కుప్పంలో వైసీపీ నేత సెంథిల్ కుమార్ సీఐపై దాడి చేస్తే, అసోసియేషన్ పెద్దల నోరుఎందుకు పెగల్లేదు? గురజాల ఎమ్మెల్యే కాసుమహేష్‌రెడ్డి,"ఏందయ్యా బొంగు పోలీసులు, ఎన్నికలు అయ్యాక నాకాళ్లు పట్టుకుంటారు" అంటే అతన్ని ఎందుకు అరెస్ట్ చేయ లేదు? వైజాగ్‌లో టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ ఇంటిపై వైసీపీ వారు దాడి చేసినప్పుడు, పోలీసులకు గాయాలైతే, అప్పుడు మీఅసోసియేషన్ నోరు బొంగురు పోయిందా?ఎంపీ రఘురామరాజుని సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్ ఇష్టానుసారం దారుణంగా హింసిస్తున్నప్పుడు పోలీస్ అసోసియేషన్‌కు చట్టాలు గుర్తు రాలేదా?

# జగన్‌రెడ్డి సభల్లో యువతులపై దుశ్శాసన పర్వం

◆ యువతుల చున్నీలు తీయించి తీరని అవమానం ◆ ఈ చర్యకు పాల్పడినవారిపై తక్షణం చర్యలు తీసుకోవాలి

◆ ముఖ్యమంత్రికి ఎక్కువైన అభత్రతాభావం ◆ మాజీ మంత్రి పీతల సుజాత



అమరావతి, నవంబరు 22(చైతన్యరథం): తనను, తన ప్రభుత్వాన్ని నమ్మొందని ముఖ్యమంత్రి నరసాపురంలో మొత్తుకోవడం చూస్తే ఆయనలో అభద్రతాభావం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆమె మాటలు యథాతథంగా... వైసీపీ పాలనలో మహిళలకు భద్రత కరువైంది. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళల్ని పూచికపుల్లల్లా తీసిపడేశారు. టీడీపీ ప్రభుత్వంలో ఎన్టీఆర్, చంద్రబాబు హాయాంలో మహిళలు ఆత్మగౌరవంతో తలెత్తుకొని జీవించడమేకాక అన్నిరంగాల్లో అగ్రస్థానంలో నిలిచారు. ప్రజల ఖర్మకొద్దీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన జగన్‌రెడ్డి హయాంలో ఏపీ మహిళలపై 52వేలకు పైగా నేరాలు ఘోరాలు జరిగాయని ఎన్సీఆర్బీ (నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) నివేదికతో తేలిపోయింది.

ఎన్సీఆర్‌బీ నివేదికలోని అంశాలవిషయమై ముఖ్యమంత్రి, మంత్రులు సిగ్గుతో తలదించుకోవాలి. తల్లుల పెంపకం సరిగాలేదని, యాధృచ్ఛికంగా రేప్‌లు జరుగుతాయని మంత్రులు వ్యాఖ్యానించడం ఆడ బిడ్డల్ని అవమానించడం కాదా? రాష్ట్రంలో ఆడబిడ్డలపై ఇన్ని దారుణాలు జరుగుతుంటే దిశాచట్టంఏమైంది? మహిళల్ని వేధించినా,వారినేం చేసినా ముఖ్యమంత్రి కాపాడతారన్ననమ్మకం,ధైర్యంతోనే కామాంధులు పేట్రేగిపోతున్నారు. మహిళలు భద్రత విషయంలో జగన్‌రెడ్డి నిర్లక్ష్యం వారిపాలిట శాపంగా మారింది. ముఖ్యమంత్రి నరసాపురం సభలో ఆడబిడ్డల చున్నీలు తీసేయించడం వారిని అవమానించడం కాదా?మహిళల చున్నీలు లాగిన పోలీసులు, ఇతరులపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తున్నాం. మీ ఇళ్లల్లో మహిళల బట్టలు అలాలాగితే ఊరుకుంటారా? జగనరెడ్డి సభకు ఎందుకొచ్చామా అని మహిళలు, యువతులు సిగ్గుతో చచ్చిపోయారు. గతంలో కూడా పోలీస్ శాఖలోని ఖాళీల రిక్రూట్‌మెంట్ సమయంలో మహిళా అభ్యర్థులకు పురుషులతో కొలతలు తీయించారు. అప్పుడు తాము సమస్యను బయటపెట్టినా కూడా ముఖ్యమంత్రి, ప్రభుత్వం స్పందించలేదు. ఎంపీడీవో సరళాదేవిని,వైద్యురాలు అనితారాణిని కూడా సిగ్గుశరంలేకుండా వైసీపీ నేతలు అవమానించారు.

## వైసీపీ ప్రభుత్వ చట్టాలవల్లే ఆక్వా రంగం నిర్వీర్యం

ఆక్వా రంగం కుదేలవడానికి జగన్‌రెడ్డి అవినీతి, అస్తవ్యస్త విధానాలే కారణం. ఆక్వా రంగం గురించి గానీ, హేచరీస్, ఆక్వా ఉత్పత్తులు, ఎగుమతులతో గానీ ప్రభుత్వానికేం పని? సినిమా టిక్కెట్ల మాదిరే ఆక్వా ఉత్పత్తులను కూడా ఆదాయవనరుగా మార్చుకొని ఆక్వా రైతుల్ని రోడ్డున పడేయాలన్నదే పాలకుల ఉద్దేశమా? గిట్టుబాటు ధర లభించక ధాన్యం రైతులు నానా అవస్థలు పడుతున్నా వారి గోడు వినే నాథుడు లేకుండా పోయాడు.

మా ప్రభుత్వాన్నే నమ్మొందని జగన్‌రెడ్డి మొత్తుకుం టున్నారంటే, ఆయనకు అభద్రతా భావం ఎక్కువైంద ని స్పష్టమవుతోంది. తల్లి, చెల్లే ఆయన్ని నమ్మకపోతే, ప్రజలు ఎలా నమ్ముతారు? వివేకా హత్యకేసు విచారణను వేరే రాష్ట్రానికి బదిలీచేయమని జగన్‌రెడ్డి చెల్లి సునీత కోరిందంటే, ఆయనపై నమ్మకంలేకే కదా? జగన్‌రెడ్డి చెప్పిందొకటి, చేస్తున్న దొకటని ప్రజలకు అర్థమైంది.

## ఇంకెంత కాలం ఈ ఖర్మ

ఇంకెంతకాలం ఈ ఖర్మ(జగన్‌రెడ్డిని) భరించాలని ప్రజలంతా బోరుమంటున్నారు. జగన్‌రెడ్డికి ఓటేసిన పాపానికి మహిళలు అవమానాలు భరిస్తూ, భయంతో చస్తూ బతకాలా? రాష్ట్రాన్ని దుశ్శాసన పర్వంగామార్చిన జగన్‌రెడ్డి, ఇప్పటికైనా తన తీరు మార్చుకోవాలి. జగన్‌రెడ్డి పాలనలో మహిళలపై జరిగిన నేరాలు-ఘోరాలపై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సుజాత డిమాండ్ చేశారు.

## అది భద్రత కాదు...

# జగన్‌రెడ్డి అభద్రత!

### సీఎం సభల్లో ఆంక్షలపై చంద్రబాబు వ్యాఖ్య



అమరావతి (చైతన్యరథం), నవంబర్ 22: ఇప్పటికే పరదాలు, బారికేడ్ల మధ్య పర్యటనలకు వెళుతున్న ముఖ్యమంత్రి... నల్లరంగులో ఉన్నాయని తన సభకు వచ్చిన మహిళల చున్నీలు కూడా తీయించి వేయడం దారుణమని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మండిపడ్డారు. దీనిపై ఆయన ట్విట్టర్‌లో స్పందిస్తూ బురఖాలు వేసుకున్న ముస్లిం మహిళలను సభలోకి రానివ్వరా? గొడుగులు చూసి కూడా ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ఇదంతా పోలీసు భద్రత కాదు.... జగన్‌రెడ్డి అభద్రత అని చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. నర్సాపురం ముఖ్యమంత్రి సభలో మహిళల చున్నీలను పోలీసులు స్వాధీనం చేసుకొని పక్కనపడేస్తూ "నల్లదుస్తులతో వస్తే అనుమతి లేదు" అనే శీర్షికన పత్రికల్లో ప్రచురితమైన వార్తను చంద్రబాబు నాయుడు ట్యాగ్ చేశారు.


నల్లదుస్తులతో వస్తే అనుమతి లేదు

●సీఎం సభ వద్ద పోలీసుల అత్యుత్సాహం

## సంక్షేమ హాస్టళ్ల సమస్యలను

# సర్కారు దృష్టికి తీసుకెళ్లడమే పోరుబాట లక్ష్యం

### లోకేష్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

సంక్షేమ హాస్టల్ పోరుబాట పోస్టర్స్‌ను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. రాష్ట్రంలో వైసిపి పాలనలో హాస్టళ్ల పనితీరు అధ్వాన్నంగా మారిందని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సంక్షేమ హాస్టళ్ల పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డిపోగు బజారన్న, కర్నూలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బొగ్గుల ప్రవీణ్, నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు శాంతరాజు, కర్నూలు సిటీ ఉపాధ్యక్షుడు రంజిత్‌కుమార్, టిఎన్ఎస్ఎఫ్ నంద్యాల పార్లమెంట్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### ప్రణవ్ గోపాల్ అధ్వర్యంలో చీపురుపల్లిలో నిరసన



టిఎన్ఎస్ఎఫ్ అధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా చీపురుపల్లి బీసీ ఎస్సీ సంక్షేమశాఖ వసతిగృహాన్ని విజయనగరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ కిమ్మిడి నాగార్జున, టిఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి ప్రణవ్‌గోపాల్ సంద ర్శించారు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ శాఖల వసతిగృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి డిసెంబరు 5న అన్ని జిల్లాల కలెక్టరేట్‌ల నిరసన చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నేతల ఎదుట విద్యార్థులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. హాస్టల్ లో బాత్రూంలు లేక పిల్లలు బయటకి వెళ్లడంతో ఇటీవల ఒక బాలుడు పాముకాటుకు గురైయ్యారడని వాపోయారు. నాణ్యత లేని భోజనం, చెడిపోయిన గుడ్లు రోజు పెడుతున్నారని, ట్రంక్ పెట్టెలు, కాస్మెటిక్ చార్జీలు ఇవ్వడం లేదని తెలిపారు. ఇలాంటి భవనంలో విద్యార్థులను ఎలా ఉంచుతున్నారని వార్డెన్ ను నేతలు ప్రశ్నించారు. మరుగుదొడ్ల నిర్వహణ అధ్వానంగా ఉందని, కనీసం విద్యుత్ దీపాలు కూడా లేని స్థితి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 30 వరుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలోను సంక్షేమహాస్టల్ పోరు బాట కొనసాగు తుందని, అన్ని వసతిగృహాలను సందర్శించి ఆయా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారమయ్యే వరకు పోరాడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, విజయనగరం పార్ల మెంట్ అధ్యక్షుడు తారక రామ్‌నాయుడు,నాయకులు భరత్, బాలకృష్ణ, రామకృష్ణ, ప్రసాద్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



### రేపల్లెలో..

బాపట్ల పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మొవ్వ శరత్ చంద్ర అధ్వర్యంలో సంక్షేమహాస్టల్ పోరుబాటలో భాగంగా మంగళవారం రేపల్లె రేపల్లేటౌన్‌లోనీ ఎస్సీ,ఎస్టీ, బిసి హాస్టల్‌ని టిఎన్ఎస్ ఎఫ్ నేతలు సందర్శించారు. విద్యార్థులను కలసి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. హాస్టల్ భవనం శిథిలావస్థలో ఉండటం వలన పెచ్చులు ఊడి మీద పడుతున్నాయని ఎస్సీ, ఎస్టీ హాస్టల్ విద్యార్థులు తెలిపారు. బి.సి హాస్టల్‌లో గడ్డి పెరిగిపోయి రాత్రివేళల్లో పాములు వస్తున్నా యని చెప్పారు. బాత్రూమ్‌లో డ్రైనేజి సరిగా లేక పోవటం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని బి.సి హాస్టల్ విద్యార్థులు తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్ ఫిం గర్ ప్రింట్ పడకపోవటంతో ఎస్సీహాస్టల్ విద్యార్థుల కాస్మోటిక్స్ నిలిచి పోయాయని తెలిపారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని పరిష్కారా ఓనికి కృషి చేస్తామని టిఎన్ఎస్ఎఫ్ నేతలు విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లే నియోజకవర్గ టిఎన్ఎస్ ఎఫ్ అధ్యక్షులు బత్తుల గోపిరాజు,బాపట్ల జిల్లా సెక్రట రీ పరీశా గోపి, బద్దేల సాయి తదితరులు పాల్గొన్నారు.

### మదనపల్లిలో...

సంక్షేమ హాస్టల్ల పోరు బాట కార్యక్రమంలో భాగంగా టిఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో మదనపల్లె నియోజకవర్గం, పట్టణంలోని స్థానిక బి.సి హాస్టల్ సందర్శించి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పురీ రమేష్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆవుల మహేష్, అధికార ప్రతినిధి గండికోట గణేష్, పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి రాజేష్, నియోజకవర్గ అధ్యక్షుడు సురేష్, తదితరులు పాల్గొన్నారు.





## జి.కొండూరులో...

సంక్షేమ హాస్టళ్ల పోరుబాటలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరులో సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో మంగళవారం రాత్రి టీఎన్ఎస్ఎఫ్ బృందం హాస్టల్‌ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్ మాట్లాడుతూ ఇక్కడ చదువుతున్న 6,7 తరగతి విద్యార్థులతో బాత్రూమ్స్ కడిగించడం, కడగకపోతే విద్యార్థులను కర్రలతో వార్డెన్ కొడుతున్నారని అన్నారు. విద్యార్థులవారి సమస్యలన్నీ పేపర్ మీద రాసి టిఎన్ ఎస్ఎఫ్ బృందానికి వినతిపత్రం అందజేశారు. తక్షణమే అధికారులు తగిన చర్యలు తీసుకొని ఈ హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొండపాటి విజయ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పత్రి చరణ్ రాఘువ,మైలవరం నియోజకవర్గం నాయకులు టి.విజయ్,నరేంద్ర,యువరాజ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో...



చలికాలం వచ్చేసినా ఇప్పటికీ విద్యార్థులకు దుప్పట్లు అందించకపోవడం వైసిపి ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శ నమని నెల్లూరు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు షేక్ అమ్రుల్లా ధ్వజమెత్తారు. నెల్లూరు నగరంలోని ఎస్సీ బాలుర వసతి గృహంను పరిశీలించిన టిఎన్ఎస్ఎఫ్ సంక్షేమ హాస్టల్ పోరుబాట బృందం విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసు కుంది. వెంటనే సంక్షేమ హాస్టళ్లలో ఉన్న విద్యార్థులకు దుప్పట్లను, ట్రంకు పెట్టెలను, యూనిఫారంలను ప్రభుత్వం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. రాత్రిపూట విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్య లను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు హాస్టల్ విద్యార్థులతో కలిసి రాత్రి అక్కడే నిద్రచేశారు.

## నర్సరావుపేటలో...



టిఎన్ ఎస్ఎఫ్ సంక్షేమ హాస్టళ్ల పోరుబాట కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా నరసరావుపేట టౌన్ బిసి హాస్టల్స్‌కి వెళ్లి విద్యార్థులను కలసివారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు, నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్షులు ఏనుగంటి భార్గవ్‌సాయి,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జాకీర్, పల్నాడు జిల్లా అధికారప్రతినిధి దైవచిన్నబాబు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో...



సంక్షేమహాస్టల్ల పోరుబాట కార్యక్రమంలో భాగంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ, పార్లమెంట్ కమిటీ సభ్యులు రాజమండ్రిలోని ఎస్సీ హాస్టల్‌ను సందర్శించారు. మంచి నీటి సరఫరా సరిగా ఉండటం లేదని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జోన్ 2 కోఆర్డినేటర్ అజయ్ రత్నాకర్. తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు తెరపల్లి సాయిదీపక్, టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## విశాఖజిల్లాలో...



సంక్షేమ హాస్టల్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా విశాఖజిల్లా ఎల్.కోట & కొండగంగుపూడి ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ వసతిగృహాలని టిఎన్ఎస్ఎఫ్ నేతలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు ఎస్. రతన్ కాంత్, నియోజకవర్గం అధ్యక్షుడు డెక్క ఈశ్వరరావు, ప్రదాన కార్యదర్శి భూమిరెడ్డి మోహన్ రాజు, వైస్ ప్రెసిడెంట్ గణేశ్, రోహిణి కుమార్, ముమ్మలూరి సూర్య నారాయణ, కొండల రావ్, వెంకట రావ్, మణి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో...




సంక్షేమ హాస్టళ్ల పోరుబాట కార్యక్రమంలో భాగంగా అనంతపురం ఎస్టీ హాస్టల్ ను టిఎన్ఎస్ఎఫ్ బృందం పరిశీలించింది. ఈ కార్యక్రమంలో టిఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దూదేకుల రఫీ, టిఎన్ఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాలోకేష్ యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు గంగాధర్, కిరణ్, వంశీ, రాజు, అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో...



టిఎన్ఎస్ఎఫ్ తలపెట్టిన సంక్షేమ హాస్టల్లో పోరుబాట కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం పాపా నాయుడు పేట పంచాయితీలో వెనుక బడిన తరగతులకు హాస్టల్‌ను టిఎన్ఎస్ఎఫ్ తిరుపతిపార్లమెంట్ అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్‌దఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్లో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కోబాకు లక్ష్మణ్,తిరుపతి నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పాలవాయి హేమంత్, పార్టీ నాయకులు ఎం రవికుమార్, శ్రీనివాసులు ,బుల్లప్ప, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురం నియోజకవర్గంలో...




టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సంక్షేమ హాస్టల్ల పోరుబాట కార్యక్రమంలో భాగంగా కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల హాస్టల్‌ను టిఎన్ ఎస్ఎఫ్ నేతలు సందర్శించారు. విద్యార్థినులు ఎదుర్కొంటున్న ఇబ్బందు లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీ.ఎన్.ఎస్.ఎఫ్ కడప పార్లమెంట్ అధ్యక్షులు గొరిగెనూరు సుధీర్ రెడ్డి, టీ.ఎన్.ఎస్.ఎఫ్ కడప పార్లమెంట్ కార్యదర్శి హుస్సేన్ ఖాన్, టీ.ఎన్.ఎస్.ఎఫ్ కమలాపురం నియోజకవర్గ అధ్యక్షుడు శశికాంత్, పార్లమెంట్ కార్యదర్శి భాను ప్రకాశ్ పాల్గొన్నారు.

# ప్రకాశ్‌రెడ్డీ... నూరుతప్పులు అయిపోయాయ్!

- నోరుంది కదా అని ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోను
- చదువుకున్నకు-సంస్కారివి, మహిళలను గౌరవించడం నేర్చుకో
- ఇన్ని రోజులు మౌనంగా ఉన్నా.. ఇక సహించేది లేదు
- సీఎం జగన్ రెడ్డీ... రాప్తాడు వైపు కళ్లు తెరిచి చూడు
- జాకీ పరిశ్రమను డబ్బుకోసం వెళ్లగొట్టింది నిజం కాదా?
- ఎమ్మెల్యే వల్లే 6వేల కుటుంబాలకు ఉపాధి లేకుండా పోయింది
- నా పాదయాత్రని అడ్డుకునేందుకు 250 మంది పోలీసులా?
- ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాదయాత్ర చేసే తీరుతా
- విజయవంతంగా కొనసాగిన పరిటాల సునీత పాదయాత్ర

**రాప్తాడు (చైతన్యరథం), నవంబర్ 22:** అడుగడుగునా అడ్డంకులు.. ఎటు చూసినా ఆంక్షలు.. అయినా వెనక్కు తగ్గలేదు.. రైతుల కోసం అడుగులు ముందుకే పడ్డాయి. పోలీసు ఆంక్షలను దాటుకుంటూ మాజీ మంత్రి పరిటాల సునీత మూడో వారం పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేశారు. పరిటాల సునీత రైతుల కోసం నేనున్నాననే భరోసా ఇచ్చారు. రైతు కోసం తెలుగుదేశం పార్టీ పేరుతో రాప్తాడు నియోజకవర్గంలో మాజీ మంత్రి సునీత చేపట్టిన పాదయాత్ర రాప్తాడు మండలంలో మంగళవారం విజయవంతంగా పూర్తిచేశారు. భారీవర్షాల వల్ల నష్టపోయిన రైతుల కష్టాలను.. అలాగే ప్రస్తుతం రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు నియోజకవర్గంలో ఇప్పటికే రెండు మండలాల్లో పాదయాత్ర చేశారు. తాజాగా రాప్తాడు మండలంలో గాండ్లపర్తి నుంచి పాదయాత్రను ప్రారంభించారు. గాండ్లపర్తి గ్రామం నుంచి జి.కొత్తపల్లి, బుక్కచర్ల, అయ్యవారిపల్లి మీదుగా రాప్తాడు వరకు 15 కిలోమీటర్లు పాదయాత్ర సాగింది. రాప్తాడు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రైతు సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. అయితే కనగానపల్లి మండలంలో పాదయాత్రకు భారీ స్పందన చూసి ఓర్వలేని వైసిపి నాయకులు ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టి పోలీసుల



ద్వారా అడ్డంకులు సృష్టించారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 250 మంది పోలీసులతో ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి రైతులను టిడిపి కార్యకర్తలను పాదయాత్రలో పాల్గొనకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. నేనేమైనా యుద్ధానికి వెళుతున్నానా, రైతులను పరామర్శించడానికి కదా వెళ్తున్నాను అంటూ పోలీసుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు. మీరు చెప్పినట్టుగానే పాదయాత్రను వాయిదా వేసుకున్నా.. మళ్లీ అడ్డంకులు సృష్టించడమేంటని ప్రశ్నించారు. రైతులను పరామర్శిస్తే మీకు వచ్చిన నష్టం ఏంటని వైసీపీ నాయకులను నిలదీశారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి బాగా పనిచేస్తుంటే నన్ను అడ్డుకోవాల్సిన అవసరం ఏముందని ఆమె ప్రశ్నిం చారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి నోరు జాగ్రత్త

నోరుందికదా అని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని పరిటాల సునీత హెచ్చరించారు. శిశుపాలుడి మాదిరి నీకు నూరు తప్పులు అయిపోయాయి, ఇకపై నోరు జారితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆమె హెచ్చరించారు. రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి దౌర్జన్యాలు రోజురోజుకు పెరుగుతున్నాయని దీనికి ప్రత్యక్ష ఉదాహరణ జాకీ పరిశ్రమ తెలంగాణకి వెళ్లిపోవడమేనని అన్నా



రు. జాకీ పరిశ్రమ నిర్వాహకులను 15 కోట్లు డిమాండ్ చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ప్రకాష్‌రెడ్డి బెదిరింపుల వలన నియోజకవర్గంలో 6వేల మంది మహిళలకు ఉపాధి లేకుండా పోయిందని విమర్శించారు. పైగా జాకీ పరిశ్రమ మాప్రభుత్వ హయాంలోనే పోయిందని బుకాయించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. 2019లో జాకీ పరిశ్రమ నిర్వాహకులు ఇక్కడకు యంత్రాలను కూడా తీసుకొచ్చిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. కేవలం మీకి పర్సంటేజీలు ఇవ్వకపోవడం వలనే వారిని తరిమేశారని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. నీకు నిజంగా రైతుల పై ప్రమ ఉంటే జాకీ వెళ్ళిపోయిన తర్వాత ఆ భూములను సంబంధిత రైతులకు ఎందు కు ఇప్పించే ప్రయత్నం చేయలేదని మండి పడ్డారు. అంతేకాక నియోజకవర్గంలో నేనుమంత్రిగా ఉన్నప్పుడు మంజూరైన పనులకు ఇప్పుడు నీవు కొబ్బరి కాయలు కొడుతున్నావని, ఈరోజు నీవు తిరిగే ప్రతి రోడ్ నేను వేయించిందే అని మర్చిపోవద్దన్నారు. చంద్రబాబు, లోకేష్ లను విమర్శించే స్థాయి ప్రకాష్‌రెడ్డికి లేదని సునీత స్పష్టం చేశారు. సీఎం జగన్‌రెడ్డి ఒకసారి రాప్తాడు వైపు కళ్ళు తెరిచి చూడాలని.. ఇక్కడ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు బెదిరింపులతో చాలా మంది పురుగుల మందులు తాగి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో దేవుని దయ వల్ల వర్షాలు బాగా వచ్చాయని ఇక్కడి రైతులు ప్రస్తుతం నీటి సమస్య లేకుండా ఉన్నారంటే అది మా హయాంలో చేసిన పనులేనని గుర్తుచేశారు. ప్రస్తుతం రైతులు పంట నష్టపోతే వారిని ఆదుకునే ఆలోచన కూడా చేయడం లేదని విమర్శించారు. మరోవైపు పేరూరు డ్యామ్‌కు నీరు తెచ్చామని చెప్పుకుంటున్న ప్రకాష్ రెడ్డి అక్కడ రెండు గేట్లు విరిగిపోతే ఇప్పటివరకు మరమ్మతులు చేసే దిక్కు లేదన్నారు. కేవలం 30 వేల రూపాయలు కూడా మీ వద్ద లేవా అంటూ ప్రశ్నించారు. లేక ఇందులో కూడా మీకు పర్సంటేజ్‌లు కావాలా అంటూ ఎద్దేవా చేశారు. మరోవైపు నాకు చదువు రాదంటూ ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతున్నారని.. నాకు చదువు రాకపోయినా సంస్కారం ఉందని సునీత అన్నారు. చదువుకొన్నకు-సంస్కారివైన నీలా కారు బాంబుతో 25మందిని పొట్టన పెట్టుకోలేదని సునీత ఘాటు వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణం
తెలంగాణ తెలుగు దేశం పార్టీ



# మల్కాజ్‌గిరిలో టిడిపి జెండా ఎగరాలి!

## సమీక్షా సమావేశంలో కాసాని జ్ఞానేశ్వర్

హైదరాబాద్(చైతన్యరథం), నవంబర్ 22: మల్కాజ్‌గిరిలో మళ్లీ తెలుగుదేశంపార్టీ జెండా ఎగరాలని తెలంగాణా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్‌లో మల్కాజ్ గిరి పార్లమెంటు ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మల్కాజ్ గిరి పార్లమెంటు అధ్యక్షుడు కందికంటి అశోక్‌కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా టి.టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... మల్కాజ్ గిరి, చేవేళ్ల, నల్గండ పార్లమెంటుల్లో టిడిపి పటిష్టంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుల తయారీ కర్మాగారమని, కొందరు వెళ్లిపోయినా కొత్తవారిని తయారుచేసుకునే సత్తా తెలుగుదేశానికి ఉందన్నారు. రావుల చంద్రశేఖర్‌రెడ్డి సూచనల మేరకు శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. వారంరోజుల్లో ఖాళీగా ఉన్న ఇన్‌చార్జి పోస్టులుభర్తచేస్తామని చెప్పారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీచేయాలనే ఆకాంక్ష ఉన్న వారు తప్పనసరిగా ఆయా ప్రాంతాల్లో 35వేల సభ్యత్వం చేయించే స్థాయి కలిగి ఉండాలన్నారు. పార్లమెంటు నియోజకవర్గానికి 14మంది ఐటిడిపి తరపున సభ్యత్వ నమోదు నిపుణులను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు.రాష్ట్రంలో 119నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేసుకుని సాధ్యమైనన్ని ఎక్కువ సీట్లలో టిడిపిని గెలిపించుకోవడానికి అందరం కలసి పని చేద్దామని చెప్పారు.

పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ... మల్కాజ్‌గిరి పార్లమెంటుల ఎక్కువ మంది ఓటర్లు ఉండి మినీ ఇండియాగా భావిస్తారని అన్నారు.తెలుగుదేశంపార్టీ బలోపేతానికి మల్కాజ్ గిరి నాందిపలకాలని అన్నారు. అందరూ కలసికట్టుగా పార్టీకి పునరోత్తేజం తెచ్చి పూర్వవైభవం దిశగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అజ్మీరా రాజునాయక్, గడ్డి పద్మావతి, షేక్ ఆరీఫ్, ఐ-టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పినపాక ఇన్ చార్జిగా తాత మాధవీలత



హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 22: మహబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలోని పినపాక అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జిగా తాత మాధవీలతను నియమిస్తూ టి.టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఉత్తర్వులు జారీచేశారు. మంగళవారం నియామక పత్రాన్ని మాధవీలతకు అందజేశారు. నియజకవర్గంలో పెద్దఎత్తున పార్టీ సభ్యత్వాన్ని చేర్పించి, బలోపేతానికి కృషిచేయాల్సిందిగా జ్ఞానేశ్వర్ ఈ సందర్భంగా కోరారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వ చర్యలతో

# జయశంకర్ ఆత్మ ఘోషిస్తోంది!

- టీచర్ పోస్టులు భర్తీచేయలేని వారు దేశాన్ని ఉద్ధరిస్తారా?
- ఎనిమిదేళ్లలో విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిన ఘనత టిఆర్ఎస్ దే
- టిడిపి జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న




హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 22: పోరాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో నేటి పరిస్థితులు చూస్తుంటే తెలంగాణా జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ ఆత్మ ఘోషిస్తోందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న దుయ్యబట్టారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేయడంలో సిఎం కెసిఆర్ ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. రాష్ట్రంలో ప్రాథమిక విద్యను టిఆర్ఎస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని అన్నారు. విలేకరుల సమావేశంలో జ్యోత్స్న ఏమన్నారో ఆమె మాటల్లోనే...!

### టీచర్ పోస్టులు భర్తీచేయలేనోడు దేశాన్ని ఉద్దరిస్తాడా?

కనీసం ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేయని కెసిఆర్ దేశాన్ని ఉద్దరిస్తానని చెప్పడం విడ్డూరంగా ఉంది. తెలంగాణా బిడ్డలకు సరిగా చదువు చెప్పించలేనివాడు, వెల్ఫేర్ హాస్టళ్లలో విద్యార్థులకు సరైన భోజనం పెట్టించలేనివాడు దేశాన్ని ఏదో చేస్తానంటే నమ్మాలా? ఉపాధ్యాయులు లేకుండా పిల్లలు ఎలా చదువుకుంటారు? కనీసం మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా ప్రభుత్వం సరిగా అమలుచేయడం లేదు. గురుకుల పాఠశాలల్లో పిల్లలకు పురుగుల అన్నం, మురికినీటితో వంటకాలు పెడుతున్నారు. ఆదిలాబాద్, కాగజ్ నగర్ వంటి చోట్ల కనీసం వైద్య సదుపాయాలు లేక పిల్లలు మరణిస్తుంటే చోద్యం చూస్తున్నారు. ప్రతిగదిలో నలుగురు విద్యార్థులు మాత్రమే. అటాచ్డ్ బాత్ రూమ్, ఈ-లైబ్రరీ, ఇంటర్ నెట్ సౌకర్యం, ప్లేగ్రౌండ్, బాలబాలికలకు వేర్వేరుగా స్విమ్మింగ్ పూల్స్ అంటూ పిట్టలదొర మాటలు చెప్పారు.

### కాకమ్మ కబుర్లే తప్ప పోస్టుల భర్తీ ఏది?

వాస్తవంలో హాస్టళ్లలో కనీస సౌకర్యాలు కూడా లేక విద్యార్థులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో 25వేల ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రమోషన్లు, బదిలీలు లేక మరో 8వేల టీచర్ పోస్టులు, గురకులాల్లో 9వేల టీచర్ పోస్టులు మొత్తంగా 40వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జూన్ లో 2,400 పోస్టులకు అనుమతి ఇచ్చినా ఇంతవరకు భర్తీచేయలేదు. విద్యావ్యవస్థపట్ల కెసిఆర్ చిన్నచూపుతో వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండేళ్లకోసారి డిఎస్సీ నిర్వహించేవారు.దీనిప్రకారం తెలంగాణా ఏర్పడిన ఎనిమిదేళ్లలో 4సార్లు డిఎస్సీ నిర్వహించాల్సి ఉంది. పదిసార్లు టీచర్ పోస్టులు భర్తీచేస్తామని కాకటమ్మ కబుర్లు చెప్పడమేగాక ఆచరణలో అమలుచేయలేని దద్దమ్మ ప్రభుత్వం రాజ్యమేలుతోంది.

### యువత త్యాగఫలాన్ని కెసిఆర్ కుటుంబం అనుభవిస్తోంది!

యువత త్యాగాలతో సాధించుకున్న తెలంగాణా ఫలాలను కెసిఆర్ కుటుంబం అనుభవిస్తోంది. కెసిఆర్ కుటుంబంలో బిడ్డకు ప్రజలు ఉద్యోగాన్ని ఊడగొడితే బ్యాక్ డోర్ ద్వారా మరో ఉద్యోగం వేయించుకున్నారు. రాష్ట్రంలో లక్షలాదిమంది యువతను నిరుద్యోగులుగా మార్చారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 11 డిఎస్సీలు నిర్వహించి 1.72లక్షల టీచర్ పోస్టులను భర్తీచేసింది. ప్రతి కిలోమీటరుకు ఒక ప్రాథమిక పాఠశాల, 3కిలోమీటర్లకు ఒక ప్రాథమికోన్నత పాఠశాల, 5 కిలోమీటర్లకు ఉన్నత పాఠశాల, మండలానికొక జూనియర్ కళాశాల, రెవిన్యూ డివిజన్ కొక ఇంజనీరింగ్ కళాశాల, జిల్లాకొక మెడికల్ కళాశాల ఏర్పాటుచేసి తెలంగాణాలో విద్యారంగంలో టిడిపి ఎనలేని ప్రగతి సాధించింది.

### పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌లో అధఃపాతాళానికి!

టిఆర్ఎస్ 8ఏళ్ల పాలనలో కేంద్ర విద్యాశాఖ ఇచ్చిన పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో రాష్ట్రికి దేశంలో కిందినుంచి 7వ స్థానం వచ్చింది. బీహార్ కూడా ఈ ఇండెక్స్‌లో తెలంగాణా కంటే ముందుండటం సిగ్గుచేటు. యుడిఐఎస్సీ సర్వేలో తెలంగాణా ర్యాంకు 23నుంచి 31కు దిగజార్చారు.రాష్ట్రంలో 72.4శాతం ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ సౌకర్యం లేదు. యూనవర్సిటీలనుసమస్యల్లో ముంచారు.వేలాది పోస్టులు భర్తీచేయకుండా విద్యార్థులనుకష్టాల్లోకి నెట్టారు. ఎన్నికల సమీక్షలుపక్కనబెట్టి తెలంగాణా బిడ్డల భవిష్యత్తు కాపాడండి. టీచర్ పోస్టులఖాళీలను వెంటనే భర్తీ చేయండి. డ్రాపౌట్స్ తగ్గించేలాచూడండి. మేని ఫెస్టోలో ఇచ్చినహామీలు, వాగ్దానాలను తక్షణమే అమ లుచేయండి.లేనిపక్షంలో టిడిపిపక్షాన రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామనితిరునగరి జ్యోత్స్న హెచ్చరించారు.



గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మహబుబ్ నగర్ పార్లమెంట్ మహబుబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన పార్టీ సీనియర్ నేత మాజీ ఎంపీపీ బి వెంకటయ్యని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యురో సభ్యులు, కేంద్ర పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు తన స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఆయన వెంట రాష్ట్ర పార్టీ కార్యదర్శి కాసీం, మహబూబ్ నగర్ టౌన్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు బి చంద్రశేఖర్ రెడ్డి, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయం
NATIONAL NEWS



## ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేను కొట్టిన కార్యకర్తలు

న్యూఢిల్లీ,నవంబరు 22: ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే గులాబ్‌సింగ్ యాదవ్‌ను ఆ పార్టీ కార్యకర్తలు సోమవారం రాత్రికొట్టారు. ఢిల్లీలోని మటియాలా ఎమ్మెల్యే గులాబ్ సింగ్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్(ఎంసీడీ) ఎన్నికల్లో ఆప్ టిక్కెట్లు అమ్ముకున్నారని ఆప్ కార్యకర్తలు ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో మొదట కొద్దిసేపు టిక్కెట్ల పంపిణీ విషయమై వాగ్వివాదం జరిగింది. ఆ తర్వాత ఆప్ కార్యకర్తలు ఆగ్రహించి గులాబ్ సింగ్ కాలర్ పటుకుని కొట్టారు. కార్యాలయం బయటకు తీసుకొచ్చి కూడా కొట్టారు. అయితే, గులాబ్ సింగ్ ఎలాగోలా తప్పించుకొని పారిపోయి ప్రాణాలు కాపాడుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోను బీజేపీ నేతలు షేర్ చేస్తున్నారు. అయితే, ఈ ఘటనపై ఆప్ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా స్పందించలేదు. టిక్కెట్ పంపిణీ విషయమై గొడవ జరిగిందని ఆ తరువాత కొంతమంది కార్యకర్తలు ఆయనపై దాడిచేసినట్లు ద్వారక డీసీపీ హర్షవర్ధన్ తెలిపారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## మైనారిటీల గుర్తింపుపై అభిప్రాయాలు తెలిపిన 14 రాష్ట్రాలు

### సుప్రీం కోర్టుకు కేంద్రం సమర్పించిన నివేదిక

న్యూఢిల్లీ, నవంబరు 22:దరాష్ట్ర స్థాయిల్లో మైనారిటీలను గుర్తించే అంశంపై ఇప్పటి వరకు 14 రాష్ట్రాలు తమ అభిప్రాయాలను తెలిపినట్లు కేంద్రం మంగళవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, ఇతర భాగస్వాములతో సంప్రదింపులు కొనసాగిస్తున్నట్లు వివరించింది. ఇంకా 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఎటువంటి సమాధానం రాలేదనిపేర్కొంది. ఇది సున్నితమైన అంశమైనందున తమ అభిప్రాయాలను తేల్చిచెప్పేందుకు మరికొంత సమయం కావాలని కేంద్రం సుప్రీం కోర్టుకు విజ్ఞప్తిచేసింది. దీనిపై న్యాయమూర్తులు ఎస్.కె.కౌల్, ఏఎస్ ఓకతో కూడిన ధర్మాసనం కేంద్రానికి 6వారాలు గడువు ఇచ్చింది. కేసువిచారణను జనవరికి వాయిదా వేసింది. రాష్ట్రస్థాయిలో మైనారిటీలను గుర్తిం చేందుకు ఆదేశాలివ్వాలని న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం విచారించింది. 10రాష్ట్రాల్లో హిందువులు మైనారిటీలని ఆ పిటిషన్ పేర్కొంది. కేసు విచారణ సందర్భంగా, కేంద్ర మైనారిటీ వ్యవహారాలశాఖ దాఖలు చేసిన నివేదికను సుప్రీంకోర్టు పరిశీలించింది. కేంద్రం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ కోర్టుకు హాజరయ్యారు. అక్టోబరు 31న నివేదికలను కోర్టుకు సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ అంశాలను లోతుగా పరిశోధించాల్సిన అవసరం ఉందని, ఆకస్మికంగా నిర్ణయం తీసుకోలేమని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది.

మైనారిటీలను గుర్తించే విషయంలో తమ అభిప్రాయాలను కేంద్రానికి తెలియ జేసిన 14రాష్ట్రాల్లో పంజాబ్,మిజోరామ్, మేఘాలయ, మణిపూర్, ఒడిశా, ఉత్తరాఖండ్, నాగాలాండ్, హిమా చల్ ప్రదేశ్, గుజరాత్, గోవా, పశ్చిమ బెంగాల్, త్రిపుర, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కేంద్రపాలిత ప్రాంతా లైన లడఖ్, దాద్రా-నగర్ హవేలీ-డామన్-డయ్యూ, ఛండీగఢ్ ఉన్నాయి. హిందువులు, ఇతర కమ్యూనిటీలు ఎక్కడైతే తక్కువగా ఉన్నారో అక్కడ వారికి మైనారిటీ హోదా ఇవ్వవచ్చా అనే విషయంపై రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని గత మార్చిలో కేంద్రం తమ అభిప్రాయం తెలియజేసింది.

### ఢిల్లీ మంత్రి సత్యేందర్ జైన్‌కు
# మసాజ్ చేసింది ఓ రేపిస్ట్



న్యూఢిల్లీ, నవంబరు 22: మనీలాండింగ్ కేసులో తిహార్ జైలులో ఉన్న ఆమ్‌ఆద్మీ పార్టీ(ఆప్)కి చెందిన ఢిల్లీ మంత్రి సత్యేందర్ జైన్‌కు జైల్లో మసాజ్ చేసింది ఫిజియోథెరపిస్ట్ కాదని ఓ రేపిస్ట్ అని బీజేపీ నేత షాజాద్ పూనావాలా ట్వీట్ చేశారు. మంత్రికి మసాజ్ చేసింది ఫిజియోథెరపిస్ట్ అని ఆప్ వర్గాలు తెలిపాయి. అతను ఫిజియోథెరపిస్ట్ కాదని, పోక్సో చట్టం కింద లైంగిక దాడి కేసులో శిక్ష అనుభవిస్తున్న నిందితుడు రింకూ అని తీహార్ జైలు అధికార వర్గాలు చెప్పినట్లు తెలుస్తోంది. అతనిపై పోక్సోచట్టంలోని సెక్షన్ 6, ఐపీసీ 376, 506, 509 కింద అభియోగాలు నమోదైనట్లు పేర్కొన్నారు. వారు నిజంగా తీహార్‌ను థాయ్‌లాండ్‌గా మార్చా రని షాజాద్ పూనావాలా విమర్శించారు. సత్యేందర్ జైన్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అవినీతిని సమర్థించడం ఆపాలన్నారు. మరో వైపుకాంగ్రెస్‌నేత అల్కాలాంబ ఆప్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అమ్మాయిలపై లైంగికదాడిచేసే వారితో సేవలుచేయించు కుంటున్నారని, ఆ తర్వాత వారిని రక్షిస్తారని ఆరోపించారు. కాగా,తీహార్ జైలులో సత్యేందర్ జైన్‌కు మసాజ్ చేసే సీసీటీవీ ఫుటేజీ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫుటేజీని ఈడీ కోర్టుకు అందింజేసింది. తీహార్‌లోని ఏడో నెంబర్ జైలులో సత్యేందర్ జైన్‌కు సకల సౌకర్యాలు కల్పించిన జైలు సూపరింటెండెంట్‌తో సహా నలుగురు జైలు అధికారులు, సిబ్బందిని సస్పెండ్ చేశారు. 35 మందికిపైగా జైలు అధికారులు, సిబ్బంది మార్చారు. మనీలాండరింగ్ కేసులో సత్యేందర్ జైన్‌ను ఈడీ మే 30న అరెస్టు చేసిన విషయం తెలిసిందే.ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఆయనపై కేసునమోదు చేసింది. అంతకు ముందు ఏప్రిల్‌లో జైన్ కుటుంబానికి చెందిన రూ.4.81కోట్ల విలు వైన స్థిరాలను జప్తు చేసింది.

# విమానంలో వెళ్లే అయ్యప్ప భక్తులకు శుభవార్త



న్యూఢిల్లీ, నవంబరు 22: విమాన ప్రయాణ చేసే అయ్యప్పస్వామి భక్తులకు విమానయాన శాఖ భద్రతా విభాగం(బీసీఏఎస్) శుభవార్త చెప్పింది. విమాన ప్రయాణం చేసే అయ్యప్ప భక్తులు ఇకపై ఇరుముడిని క్యాబిన్ లగేజీలో తీసుకువెళ్లేందుకు అనుమతించింది. అన్ని తనిఖీల తర్వాత అయ్యప్ప భక్తులు తీసుకెళ్లే ఇరుముడిని క్యాబిన్‌లోకి అనుమతించాలని అన్ని విమానాశ్రయాల సెక్యూరిటీసిబ్బందికి బీసీఏఎస్ మార్గదర్శకాలు జారీచేసింది. జనవరి 20వరకూ విమానాల్లో శబరిమల వెళ్లే భక్తులకు ఈ వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. మండలం, మకరజ్యోతి దీక్షలు పూర్తయ్యే వరకూ అవకాశం కల్పిస్తున్నట్లు బీసీఏఎస్ డైరక్టర్ జనరల్ పేర్కొన్నారు. శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తులకు ఇరుముడి (నెయ్యి, కొబ్బరి కాయ, ఇతర పూజా సామాగ్రి) చాలా పవిత్రమైనది. అయితే, ప్రస్తున్న నిబంధనల ప్రకారం మండే స్వభావం ఉన్న కొబ్బరి కాయలను ప్రయాణికులతోపాటు తీసుకువెళ్లేందుకు అనుమతిలేదు. భారీ సంఖ్యలో వచ్చిన భక్తుల విజ్ఞప్తి మేరకు ఇరుముడిని భక్తులు తీసుకు వెళ్లేందుకు అనుమతించాలని బీసీఏఎస్ నిర్ణయం తీసుకుంది.

## అంతర్జాతీయం
## INTERNATIONAL NEWS



# చైనా ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం

## 36మంది దుర్మరణం

అన్యాంగ్ (చైనా): చైనాలోని హెనాన్ ప్రావిన్స్‌లోని అన్యాంగ్ (%ూఅఖఅస్త్ర%) నగరంలోని ఓ ఫ్యాక్టరీలో సంభవించిన భారీ ప్రమాదంలో 36 మంది కార్మికులు చనిపోగా... మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన సోమవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో జరిగింది. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అగ్నిప్రమాదం గురించి సమాచారం అందుకున్న స్థానిక అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. 200 మందికి పైగా ఉద్యోగులు, దాదాపు 60 అగ్నిమాపక బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. రాత్రి 11 గంటల ప్రాంతంలో మంటలు అదుపులోకి వచ్చినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ ప్రమాదానికి కారణమైన వారిని అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

### గతంలోనూ ఇదే తరహా ప్రమాదాలు

భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, అధికారుల అవినీతి కారణంగా డ్రాగన్ కంట్రీలో పారిశ్రామిక ప్రమాదాలు తరుచూ జరుగుతూ ఉంటాయి. జూన్‌లో షాంఘైలోని రసాయన కర్మాగారంలో జరిగిన పేలుడులో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. గత సంవత్సరం సెంట్రల్ సిటీ షియాన్‌లో గ్యాస్ పేలుడు కారణంగా 25 మంది మృతి చెందారు. మార్చి 2019లో షాంఘైకి 260 కిలోమీటర్ల దూరంలో ఉన్న యాంచెంగ్‌లోని ఒక రసాయన కర్మాగారంలో పేలుడు సంభవించి 78 మంది మరణించారు. నాలుగు సంవత్సరాల క్రితం ఉత్తర టియాంజిన్‌లోని రసాయన గిడ్డంగిలో ఒక భారీ పేలుడు సంభవించి.. 165 మంది మృత్యువాతపడ్డారు. ఇది చైనా యొక్క అత్యంత ఘోరమైన పారిశ్రామిక ప్రమాదాలలో ఒకటి.

# వారంలో 70మంది ఆందోళనకారుల మృతి

## ఇరాన్‌లో తీవ్రతరమైన అణచివేత చర్యలు

టెహ్రాన్ : హ్యూమ్‌వరల్డ్ న్యూస్ నిరసనలపై ఇరాన్ అణిచివేతను తీవ్రతరం చేయడంతో వారంలో 72 మందికి పైగా మరణించారు. కుర్దిష్, బలూచ్ మైనారిటీలకు చెందిన పౌర నిరసనకారులను క్రమపద్ధతిలో మట్టుబెట్టారు. మహ్సా అమినీ మరణంతో చెలరేగిన నిరసనలపై అణిచివేతలో గత వారం రోజుల్లోనే ఇరాన్ భద్రతా దళాలు కుర్దిష్ జనాభా ఉన్న ప్రాంతాల్లో 56 మందితో సహా 72 మందిని చంపినట్లు హక్కుల సంఘం మంగళవారం తెలిపింది. సెప్టెంబర్ లో పోలీసుల కస్టడీలో అమిని (22) మరణించిన తరువాత నిరసనలు చెలరేగాయి. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత తాజా నిరసనలు మతాధికారుల నాయకత్వానికి అతిపెద్ద సవాలుగా మారాయి.

పొరుగున ఉన్న ఇరాక్‌లోని తమ స్థావరాల నుండి నిరసనలను ప్రేరేపిస్తున్నట్లు ఇరాన్ ఆరోపించింది. బహిష్కరించబడిన కుర్దిష్ వ్యతిరేక సమూహాలపై ఇటీవల పదేపదే క్రాస్-బోర్డర్ క్షిపణి, డ్రోన్ దాడులను ప్రారంభించింది.

నార్వేకు చెందిన గ్రూప్ ఇరాన్ హ్యూమన్ రైట్స్ ఇరాన్ లోపల హింసపై తన తాజా నివేదికలో 51 మంది పిల్లలు, 21 మంది మహిళలతో సహా దేశవ్యాప్తంగా 416 మందిని భద్రతా దళాలు చంపినట్లు తెలిపింది. గత వారం రోజుల్లోనే 72 మంది ప్రాణాలు కోల్పోయారని, పశ్చిమ కుర్దిష్ జనాభా ఉన్న ప్రాంతాల్లో 56 మంది మృతుల్లో ఉన్నట్లు తెలిపింది. ఇటీవల రోజులుగా నిరసన కార్యకలాపాలు పెరుగుతున్నాయని పేర్కొంది.

మహాబాద్, జవాన్‌రోడ్, పిరాన్‌షహర్‌తో సహా కుర్దిష్-జనాభా కలిగిన పశ్చిమ ఇరాన్‌లోని అనేక పట్టణాలు పెద్ద నిరసనలను చవి చూశాయి. ఇరాన్‌లోని కుర్దిష్ ప్రాంతాలపై దృష్టి సారించిన నార్వేకు చెందిన హెంగావ్ హక్కుల సంఘం ఇరాన్ భద్రతా దళాలు మెషిన్ గన్‌లతో నిరసనకారులపై నేరుగా కాల్పులు జరుపుతున్నాయని, నివాస ప్రాంతాలను షెల్లింగ్ చేస్తున్నాయని ఆరోపించింది.





# ధరలు నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

**- మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్**



**తెనాలి(చైతన్యరథం), నవంబర్ 22:** ధరలు నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. తెనాలి మండలం హాఫ్‌పేట గ్రామంలో జరిగిన బాదుడే-బాదుడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ప్రజలు వైసీపీ పాలన పట్ల విసిగిపోయారన్నారు. జగన్ మాట్లాడేవన్నీ అబద్ధాలేనన్నారు. ఎన్నికలకు ముందు జగన్‌లేనిపోని వాగ్దానాలు చేసి అదికారంలోకి వచ్చాక ప్రజల్ని నిండా మోసం చేస్తున్నారన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు రాష్ట్రంలో ఉన్నంతగా ఏ రాష్ట్రంలో లేవన్నారు. అమ్మ ఒడి అంటూ నాన్న బుడ్డీలో నుంచి తీసేసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ ఎమ్మెల్యేల అరాచకాలు, దోపిడీలు అధికమయ్యాయన్నారు. జగన్‌లో అభద్రతాభావం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందన్నారు. అదే సందర్భంగా జన జాగృతి యాత్ర కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ వైసీపీ ఎమ్మెల్యేలు చేస్తున్న అరాచకాలు, దోపిడీపై, పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు గురించి తెలియజేశారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తోపాటు ఈ కార్యక్రమంలో హాఫ్ పేట తెలుగుదేశంపార్టీ శ్రేణులు, నియోజకవర్గపార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులను వంచిస్తూ కపట ప్రేమ వలకబోస్తున్న జగన్‌రెడ్డి

**- జిల్లా బిసి సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్**

**తెనాలి(చైతన్యరథం), నవంబర్ 22:** జగన్‌రెడ్డి మత్స్యకారులను వంచిస్తూ కపట ప్రేమ వలకబోస్తున్నారని టీడీపీ నేత వేములకొండ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్‌ని ఫిష్ ఆంధ్ర ప్రదేశ్‌గా మారుస్తానని మోసం చేస్తూ మత్స్యకారుల పట్ల అబద్ద ప్రచారం చేస్తూ కపట ప్రేమ చూపాంన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా గుంటూరు జిల్లా బిసి సెల్ ఆధ్వర్యంలో గుంటూరు చేపల మార్కెట్లో మంగళవారం నిరసన కార్యక్రమం జరి గింది. ఈ సందర్భంగా జిల్లా బిసి సెల్ అధ్య క్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మత్స్య పరిశ్రమను ప్రోత్స హించడం వలెనే దేశంలో ఆక్వా రంగంలో మొదటి స్థానంలో నిలవగలిగామన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మత్స్య కారులకు సంబంధించి వేలాది ఎకరాల భూములను బల వంతంగా లాక్కుందన్నారు. వాన్ పిక్, గంగవరం పోర్టుకు భూములు ఇవ్వని మత్స్య కారులపై బలవం తంగా కేసులు పెట్టి లాక్కున్నారన్నారు. వైయస్, కాంగ్రెస్ భూదాహాన్ని ప్రశ్నించినందుకు సోంపేట, కాకరాపల్లిలో ఐదుగురు మత్స్య కారులను కాల్చి చంపారు. తెదేపా ప్రభుత్వ హయాంలో 50 ఏళ్ళు పైబడిన మత్స్యకారులకు ఎన్టీఆర్ భరోసా పథకం క్రింద ప్రతినెలా 1000 రూపాయలు పెన్షన్ అందిం చింది. తెదేపా ప్రభుత్వ హయాంలో వలల సబ్సిడీకి 72కోట్లు కేటాయించింది. మత్స్యకారులకు మును పెన్నడూ లేనివిధంగా అభివృద్ధి ఫలాలు అందించింది. 43వేల కోట్ల రుణాలు మాఫీ చేయటమే కాకుండా చంద్రన్న భీమా, వేట విరామ సమయంలో 80వేల మత్స్యకార కుటుంబాలకు 4వేల భృతి అందజేసిన ఘనత తెలుగుదేశంపార్టీకే చెందుతుందని అన్నారు. ఈ ప్రభుత్వంలో మత్స్య కారులు జీవితాలు అత్యంత దూర్భరంగా మారాయి, అందుకే ఆంధ్ర ప్రదేశ్‌కు ఇదేమి ఖర్మరా అని ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిపోతున్నారు. వైకాపా ప్రభుత్వం మత్స్యకారులకు చేసిందేమి లేదు. మత్స్య కారులను మోసం చేయడమే కాకుండా మత్స్యకార దినోత్సవం చేయడం వైకాపా వెన్నుపోటుతనానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మారం కిషోర్ మాట్లాడుతూ... ఈ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఫిషింగ్ ఆంధ్రప్రదేశ్ అని చెప్పి మత్స్య కారుల పొట్ట కొట్టి రోడ్డున పడేసారు, జగన్‌రెడ్డి మీటింగ్ పెట్టి బటన్ నొక్కడమేగాని సంక్షేమ పథకా లు ప్రజలకు చేరే పరిస్థితి లేదు, ఏరోజు ఈ ముఖ్య మంత్రి గాని మత్స్య శాకమంత్రి గాని ఆర్థికంగా చితికి పోయిన మత్స్యకార కుటుంబాలను పలకరించింది లేదు, AP ప్రజలందరూ ఈ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ఎపుడు అని ఎదురు చూస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధి కార కమిటీ రాష్ట్ర కన్వీ నర్ హనుమంత్ రాజా, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి కేఎం ఈహుస్సేన్, జిల్లా బీసీసెల్ కార్య నిర్వా హక కార్యదర్శులు సూరే శ్రీనివాసరావు, వంగర ఏడు కొండలు,గట్టి శ్రీనివాస రావు,మేడూరు శివ బ్రహ్మం తదితర బీసీ నాయకులు పెద్దఎత్తున



## నడిరోడ్డుపై ప్రసవం...

# ఇదేమి ఖర్మ

**టీడీపీ గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ**



**గుంటూరు, నవంబరు 22 (చైతన్యరథం):** తిరుపతిలో నడిరోడ్డు పై నిండు గర్భిణీ ప్రస వించే పరిస్థితి ఏర్ప డిందంటే ఇదేమి ఖర్మ, రాష్ట్రానికే సిగ్గు చేటు అని టీడీపీ గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ పేర్కొన్నారు. రోడ్డుపై బెడ్ షీట్ చాటున గర్భిణీ ప్రసవించిందంటే ఆరోగ్యశాఖా మంత్రి ఎక్కడ, 108 సేవలు ఎక్కడ అని ఆయన మంగళవారం ఒక ప్రటనలో ప్రశ్నించారు.

పక్కనే ప్రసూతి ఆస్పత్రి ఉన్నా పట్టించుకునే డాక్టర్ లేదు, అధికారులూ లేరు. పైగా ఆరోగ్యశాఖ పనితీరు చాలా బాగా ఉందని, బ్రహ్మాండంగా పని చేస్తున్నారని విలేకరుల సమావేశాల్లో చెప్పడం, బిల్డ్ అప్‌లు అని ఎద్దేవా చేశారు. అమ్మా అయ్యా అందరికీ దండాలు.. ఒక్కసారి, ఒక్కఛాన్స్ అని బతిమిలాడుకుంటే వైసీపీకి అధికారం ఇచ్చారు, ఇప్పుడు ప్రజలు అనుభవిస్తున్నారన్నారు. మరోపక్క నర్సాపురంలో జరిగిన సీఎం బహిరంగ సభకు పాఠశాల, కళాశాలల విద్యార్థినులను తరలించారని మండిపడ్డారు. సభకు వెళ్లిన ఆడపిల్లల ఒంటిపై వేసుకున్న చున్నీలను తీయించి మరీ సభా ప్రాంగణంలోకి పంపారని, ఇదేమి పనని ప్రశ్నించారు. ఇది ఎంత దారుణం అని అన్నారు. వైసీపీ పాలనలో ఆడబిడ్డలకు గౌరవంలేదు. భద్రతా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత దారుణాలకు పాల్పడతారా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనకు చరమగీతంపాడే రోజులు దగ్గరపడ్డాయన్నారు. త్వరలోనే ప్రజలు వైసీపీకి తగిన బుద్ధి చెబుతారని మేడా రామకృష్ణ హెచ్చరించారు.

# ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం అడ్డగింత



● వైసీపీ నాయకులు, పోలీసుల తీరుపై మండిపడ్డ మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు

పెనమలూరు (చైతన్యరథం) నవంబరు 22: రాష్ట్రంలో ప్రజలు పడుతున్నాయి ఇబ్బందులను ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం కోసం తెలుగుదేశం పార్టీ మొదలుపెట్టిన ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెనమలూరు నియోజకవర్గంలోని యనమలకుదురు బ్రిడ్జి వద్ద మొదలుపెట్టారు. టీడీపీ శ్రేణులు చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు, పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఒక్కసారి అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఘటనపై మచిలీపట్నం మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో రోజురోజుకు దిగజారుడు పనులు చేస్తుందన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు సంస్కారహీనులుగా ప్రవర్తిస్తున్నారని, వైసీపీ నాయకుల తీరును చూస్తే జగన్ సిగ్గుపడాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడం ప్రతిపక్షాల హక్కు అని దాన్ని కాలరాయడం పోలీసులకు తగదని వ్యాఖ్యానించారు. నాడు తాము అధికారంలోకి ఉండగా జగన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారు. కానీ ఆనాడు మేం ప్రతిపక్షాన్ని ఎప్పుడు అడ్డుకోలేదని, టీడీపీకి ఉన్న సంస్కారం జగన్‌రెడ్డి, వైసీపీకి లేవన్నారు. వైసీపీ మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని, కనీసం తట్టమట్టి పోసిన పాపాన పోలేదన్నారు. టీడీపీ హయాంలో మొదలైన యనమలకుదురు బ్రిడ్జి నాడు 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని, వైసీపీ అధికారంలోకి వచ్చాక మిగిలిన 10 శాతం పనులు కూడా చేయాలేకపోవడం దురదృష్టకరమన్నారు. జగన్‌రెడ్డి నియంత పరిపాలనకు ప్రజలే త్వరలోనే చరమగీతం పాడుతారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దానాలలోకెల్లా అన్నదానం గొప్పది

**-ఎమ్మెల్సీ దొరబాబు**



చిత్తూరు : దానాలలోకెల్లా అన్నదానం గొప్పదని ఎమ్మెల్సీ దొరబాబు పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో అన్నా క్యాంటీన్ నియోజకవర్గంలో ప్రారంభించి 50 వ రోజుకు చేరుకున్నదన్నారు. వైసివి నాయకులు పలు ఇబ్బందులకు గురిచేసిన...వారి బెదిరింపులకు భయపడకుండా అన్నా క్యాంటీన్ నడిపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబుతో పాటు ఎక్స్ మేయర్ కటారి హేమలత, రాజశేఖర్, ప్రియాంక, రాణమ్మ, దుర్గా, నాగలక్ష్మి, వరలక్ష్మి, శేషాద్రి, యువరాజు నాయుడు, మధు, దేవేంద్ర, కంద, చిన్ను, గౌస్ బాషా, మురుగ, ప్రభు తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి ప్రారంభం



రాజమహేంద్రవరం (చైతన్యరథం) నవంబరు 22: వైసీపీ ప్రభుత్వ అస్తవ్యస్త, అరాచక విధానాలతో ప్రజల జీవితం దుర్భరంగా మారిందని, గతంలో ఎప్పుడూలేని విధంగా ప్రజలపై ఈ ప్రభుత్వం విపరీతమైన భారాలు మోపిందని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందని టీడీపీ నేతలు ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక ప్రియాంక గార్డెన్స్‌లో నిర్వహించిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని టీడీపీ నేతలు ప్రారంభించారు. నిత్యావసర సరకుల ధరలు విపరీతంగా పెరగడంతోపాటు ప్రభుత్వం వివిధ ఛార్జీలు పెంచేసి ప్రజలపై విపరీతంగా భారం మోపడాన్ని నిరసించారు. పార్టీ నాయకులంతా కార్యకర్తలతో కలసి ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యల్ని, కష్టాల్ని తెలుసుకుని అండగా ఉండాలని నేతలు సూచించారు. 'రాష్ట్రంలో పరిస్థితులు, ప్రజలకు ఎదురవుతున్న ప్రధానమైన పది సమస్యల్ని ప్రస్తావించి, వాటిపై అవగాహన కల్పించి, ప్రజల్లో చర్చ జరిగేలా చూడటం, జగన్ రెడ్డి అసమర్థ, అపరిపక్వ విధానాల వల్ల ప్రజలు పడుతున్న అవస్థల్ని బయటపెట్టి, వారిని చైతన్యపరిచి, వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజాకోర్టులో నిలబెట్టడం ఈ ఆందోళన ప్రధాన ఉద్దేశమని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కె.ఎస్ జవహర్, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌ఛార్జ్ వంతల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్ని దోచేస్తున్న వైసీపీ నేతలు



కడప (చైతన్యరథం) నవంబరు 22: కడప నగర శివారులోనే భావన టౌన్‌షిప్ వద్ద మంగళవారం అఖిలపక్ష ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డిని హాజరు కాకుండా అడ్డుకునేందుకు పోలీసులు ఆయనను ముందస్తు అరెస్టు చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఆందోళనలో పాల్గొనడానికి వీలులేదని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయన నిరసన దీక్షకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను ఆక్రమించారంటూ నిరసన వ్యక్తం చేస్తున్న తమను అడ్డుకోవడం దుర్మార్గమని, భావన టౌన్‌షిప్‌లోని భూములను ఎవరు కొనవద్దు అని సూచించారు. ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు ఏవిధంగా చేపడతారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం ఎవరైనా నడుచుకోవాల్సిందేనని, ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని పుత్తా నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. డౌన్ డౌన్ జగన్ ప్రభుత్వం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో పోలీసులకు అఖిలపక్ష నేతలకు మధ్య స్వల్ప వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



రాజంపేట (చైతన్యరథం) నవంబరు 22: రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని రాజంపేట నియోజకవర్గ శ్రేణులకు రాబిన్ శర్మ టీమ్ సభ్యులు సూచించారు. మంగళవారం రాజంపేట పార్లమెంట్ పార్టీ కార్యాలయం నందు పార్లమెంట్ పరిధిలోని మదనపల్లి, తంబళ్లపల్లె, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాలకు చెందిన టౌన్, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లకు మరియు యూనిట్ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. దీంతో పాటు ఆర్‌టీఎస్ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పాలకొండలో బాదుడే బాదుడు

పాలకొండ (చైతన్యరథం) నవంబరు 22: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమం సీతంపేట మండలం కిరప గ్రామ పంచాయతీలో కిరప, జొన్నదుగూడ,పెద్దగూడ, కాముగూడ, సన్నాయినాయుడుగూడ, రాయిమానుగూడలో జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ హాజరయ్యారు. నిత్యవసర సరుకులు నుండి విద్యుత్ బిల్లులు, మొదలుకుని, పెట్రోల్,డీజిల్,ఆర్టీసీ చార్జీలు వరకు అన్నింటి పైన కూడా అధిక చార్జీలు వసూలు చేసి సామాన్యుడిని దోచుకొని తింటున్నారని, ప్రజలకు అవగాహన కల్పించి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బిడ్డిక. చంద్రరావు, మండల అధ్యక్షులు సవరతోట ముఖలింగం, సవర సోడంగా, గేదల కాంతారావు, నిమ్మక వుచ్చయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజల్ని పీక్కుతింటున్న జగన్‌రెడ్డి: బొరగం

పోలవరం (చైతన్యరథం) నవంబరు 22: జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసరాల ధరలు మరియు కరెంట్, ఆర్టీసి చార్జీలు మరియు ఇంటిపన్ను, చెత్తపన్ను, అధిక ధరలకు నాసిరకం మద్యం అమ్ముతూ మోయలేని బారాన్ని మోపుతూ ప్రజల్ని పీక్కుతింటున్నారని నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీ నర్సాపురం మండలం, అప్పలరాజుగూడెం గ్రామంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాయుడు రామకృష్ణారావు గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆచంట అనిల్, రాష్ట్ర కార్యదర్శులు జయవరపు శ్రీరామ్మూర్తి, శీలం వెంకటేశ్వరరావు, నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్ట రామారావు, మండల అధికార ప్రతినిధి కొల్లి మురళీ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పిన్నమనేనీ మధుసూధన్, పెద్దిన సత్యనారయణ, మాజీ సొసైటీ అధ్యక్షులు బొంతు సత్యనారాయణ, బిసి సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండపల్లి రవి, తెలుగురైతు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్, కాల్నిడి రాంబాబు, తోట లక్ష్మీనారాయణ, ఘంటా సతీష్, తెలుగుయువత మండల అధ్యక్షులు పెద్దిన సురేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుముడి వెంకటేశ్వరరావు, గండబోయిన వెంకట్రావు, గండబోయిన శ్రీను, సందేపూడి ప్రభాకర్ సాయి, తాల్ల దుర్గారావు, ముప్వా వెంకటకృష్ణ, ఏల్లిన జగన్, కాశినేని మాధవరావు, ఓబులనేని శ్రీనివాసరావు, సాధనాల బూసిబాబు, దొప్పసాని కృష్ణ, దవులూరి కృష్ణమోహన్, వాసిరెడ్డి రామ్మోహన్, కిలారు సాంబశివరావు, మోదుగు రామారావు, గంగరాజు, పొట్ట సూర్యచంద్రరావు, మచ్చా రవి, ఇమ్మని ఆనంద్, మెతుకుమిల్లి నాగేంద్ర, గొర్ని ప్రసాద్, కొప్పర్తి చిన్నా, నంబూరి గాబ్రియేల్, అఖిల్ గార్లు తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ వెరిఫికేషన్ పక్కాగా జరగాలి : కాగిత

● శ్రేణులకు సూచన



పెడన (చైతన్యరథం) నవంబరు 22: టీడీపీ నాయకులు తమ తమ గ్రామాల్లో మన కార్యకర్తల ఓట్లు సక్రమంగా ఉన్నాయో లేదో ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని, ఓటర్ వెరిఫికేషన్‌పై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ శ్రేణులకు సూచించారు. మంగళవారం బంటుమిల్లి మండలం నాగేశ్వరావుపేటలో నిర్వహించిన క్లస్టర్స్, యూనిట్ ఇన్‌ఛార్జిల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫేస్ 2 ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ కార్యక్రమం ప్రతి ఒక్కరూ చేపట్టాలన్నారు. కొత్త ఓట్లను జాబితాలో చేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్స్, యూనిట్ ఇన్‌ఛార్జీలు బంటుమిల్లి, కృత్తివేన్ను మండలాల పరిధిలోని వారికి దిశ నిర్దేశం ఇచ్చారు. బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు, కృత్తివేన్ను మండల పార్టీ అధ్యక్షుడు ఒడుగు తులసీరావు, క్లస్టర్ కూనసాని ప్రసాద్, బంటుమిల్లి క్లస్టర్ పర్ణం సూరిబాబు, బంటుమిల్లి మండల పరిధిలోని యూనిట్ ఇన్‌ఛార్జీలు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1 నుంచి నియోజకవర్గంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి పెద్దఎత్తున చేపట్టాలి



కురుపాం (చైతన్యరథం) నవంబరు 22: డిసెంబర్ ఒకటో తేది నుంచి నియోజకవర్గంలో పార్టీ ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ తోయక జగదీశ్వరి శ్రేణులకు సూచించారు. మంగళవారం నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలియజేస్తూ ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలని ఉద్దేశంతోనే ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కొత్త కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదనపల్లె ప్రజలకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి

● ఆర్.జే వెంకటేష్ డిమాండ్



మదనపల్లె (చైతన్యరథం) నవంబరు 22: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మదనపల్లె ప్రజలకు క్షమాపణ చెప్పాలని టీడీపీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వెంకటేష్ మాట్లాడుతూ మదనపల్లె జిల్లా చేయాలనే డిమాండ్ విస్మరించి రాయచోటి జిల్లా చేయడం ఈ ప్రాంత ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకోక పోవడమే అన్నారు. దీనిపై మదనపల్లె ముందుగా మదనపల్లె ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. వైసిపి అధికారం చేపట్టిన నాటి నుండి మదనపల్లె ప్రాంత అభివృద్ధి ఎం జరిగిందో చెప్పాలన్నారు. హంద్రీనీవా కాలువలలో నీరు రాకపోగా నిరుపయోగంగా మారాయని విమర్శించారు. చిప్పిలి, గుట్టకిందపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తి చేయలేదన్నారు. రహదారుల విస్తరణ లేదన్నారు. అభివృద్ధి జరగకపోగా జగన్‌రెడ్డి రాక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెడుతోందని విమర్శించారు. బ్యారికేడ్లు, పరదాల మధ్య రావడం ఎందుకని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా షాపులు మూత వేయించడం, ట్రాఫిక్ నియంత్రణ ద్వారా చిన్న, చితక వ్యాపారులు నష్టపోతారని అన్నారు. మదనపల్లె ప్రాంతానికి ఎమి చేస్తారో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్.ఏ మస్తాన్, బివి.రమణ, నవీన్ చౌదరి, శివకృష్ణ, బాబ్‌జాన్ పాల్గొన్నారు.

### బి.కె పార్థసారథి ఆధ్వర్యంలో

## పాదయాత్ర చేపట్టిన రైతులు



పెనుకొండ (చైతన్యరథం) నవంబరు 22: పెనుకొండ నియోజకవర్గం, రొద్దం మండలంలో పాదయాత్రకు దొడగట్ట గ్రామము నుండి రెడ్డిపల్లి పెద్దగువ్వలపల్లి గ్రామాల మీదగా రొద్దం మండల తహసీల్దార్ కార్యాలయం వరకు శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ బి.కె. పార్థసారథి ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలో అశేష జనవాహినితో పాదయాత్రకు రైతులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు నేను సైతం అంటూ వైసీపీ ప్రభుత్వంలో రైతులకు మోటార్లకు మీటర్లను బిగించడన్ని వ్యతిరేకిస్తూ గిట్టుబాటు ధరలు లేక డ్రిప్పులు, స్పిన్లర్లు, వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు లేక అతివృష్టి అనావృష్టితో బక్క చిక్కిన రైతాంగానికి జరుగుతున్నటువంటి అన్యాయాన్ని ఎలుగెత్తి చాటడానికి కదలివచ్చారు.

## ప్రభుత్వ అరాచకాన్ని ఎప్పటికప్పుడు నిలదీయాలి : తెనాలి శ్రావణ్‌కుమార్

గుంటూరు (చైతన్యరథం) నవంబరు 22: జగన్‌రెడ్డి అరాచకాలపై ప్రతి ఒక్కరూ ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీయాలని, వైసీపీ ప్రభుత్వ అవినీతిపై ప్రజల్లో పెద్దఎత్తున చర్చ జరగాలని జిల్లా టీడీపీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. పార్టీ ఆదేశాల మేరకు డిసెంబర్ 1 నుంచి ప్రతి నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ఇంటింటికి చేపట్టాలన్నారు. ఎన్నికల్లో పార్టీని గెలిపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో మాజీమంత్రి మాకినేని పెదరత్తయ్య, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్, గుంటూరు తూర్పు ఇన్‌ఛార్జ్ నసీర్ అహమ్మద్, పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్ పోరుబాటు పోస్టరు ఆవిష్కరణ



శృంగవరపుకోట (చైతన్యరథం) నవంబరు 22: లక్కవరపుకోట మండలం, లక్కవరపుకోట గ్రామంలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ మాజీ శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి స్వగృహంలో ఈ నెల 21వ తేది నుండి 30వ తేదీ వరకు టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న సంక్షేమ హాస్టల్ పోరుబాటు కార్యక్రమానికి సంబంధించిన గోడ వాల్ పోస్టరు ఆవిష్కరించారు. తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ వారి ప్రధాన డిమాండ్స్ 1. సంక్షేమ మరియు గురుకుల హాస్టల్‌లో పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచాలి. 2.విద్యార్థులకు నాణ్యమైన మెనూ అమలు చేసి పౌష్టికాహారంను అందించాలి. 3. విద్యార్థులకు సన్నబియ్యం సరఫరా చేయాలి. 4. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచి సక్రమంగా అమలు చేయాలి. 5. శిథిలావస్థలో ఉన్న హాస్టల్ భవనాలను పునఃనిర్మాణం చేయాలి. 6. అద్దె భవనాల్లో నడుపుతున్న వసతి గృహాలకు శాశ్వత భవనాలు కల్పించాలి. 7. విద్యార్థిని, విద్యార్థులకు మరుగుదొడ్లు నిర్మించి, రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలి. 8.వసతి గృహాల్లో రీడింగ్ రూములు లైబ్రరీలు స్టడీ టేబుల్స్ కుర్చీలు ఏర్పాటు చేయాలి. 9. వసతి గృహాల్లో సీసీ కెమెరాలు వాచ్మెన్ మరియు వాచ్ ఉమెన్‌లను ఏర్పాటు చేయాలి. ఈ తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించు కొరకు నవంబర్ 21 నుండి నవంబర్ 30 వరకు టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉన్న అన్ని జిల్లాలోని ఉన్న సంక్షేమ హాస్టల్ పోరపాటు కార్యక్రమం జరుపబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు దేక్క ఈశ్వరరావ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు వాకాడ బాలు, ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి మోహన్ రాజు, వైస్ ప్రెసిడెంట్ గణేశ్, తెలుగు యువత మండల అధ్యక్షులు శ్రీనాధు రాజేష్, మండల వర్తక సంఘ అధ్యక్షులు కొట్యాడ పెద్ద, సూర్య నారాయణ, కొండల రావ్, వెంకట రావ్, మణి, సంతోష్, టీ.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు, మరియు టీడీపీ కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో తోడేరు ధనదాహానికి అడ్డూ అదుపులేకుండా పోయింది

### మాజీ మంత్రి సోమిరెడ్డి ధ్వజం



సర్వేపల్లి (చైతన్యరథం) నవంబరు 22: రాష్ట్రంలో జలగన్న... సర్వేపల్లిలో తోడేలు ధనదాహానికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక వారి అత్యాశ, దోపిడీ కారణంగానే జెన్.కోకు నష్టాలు వచ్చాయని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అత్యంత అనుకూలమైన పోర్టు ఆధారిత పవర్ ప్రాజెక్టును అదానీకి అప్పగిస్తే ఊరుకోమని ముత్తుకూరు మండలం నేలటూరులోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్రాజెక్టు వద్ద 310వ రోజు నిరసనలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. 2019 ఎన్నికల్లో ముత్తుకూరు మండల ప్రజలు వైసీపీకి 4 వేల మెజార్టీ ఇచ్చినందుకు జెన్ కో ప్రాజెక్టుకు దామోదరం సంజీవయ్య పేరు తీసేసి అదానీ పేరు పెడతారంట.. మహానుభావుడైన దామోదరం సంజీవయ్య పేరును ఆ ప్రాజెక్టుకు తీసేసి అదానీ పేరు పెట్టాలనుకోవడం దురదృష్టకరమన్నారు. మా భూములతో పాటు ఊళ్లకు ఊళ్లను త్యాగం చేశామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తే ఇక్కడి తోడేరు తోడేలు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. భూములను పోగొట్టుకున్న నిర్వాసిత గ్రామాల్లోని నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వరంట..పులివెందుల నుంచి 39 మందిని తీసుకొచ్చి రెగ్యులర్ చేస్తారంట. పులివెందుల ప్రజలు తప్ప రాష్ట్ర వ్యాప్తంగా ఉండేవారు మనుషులు కాదా...ఏళ్ల తరబడి ఇక్కడ కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న వారిని పట్టించుకోరా. అర్హత కలిగిన ప్రతి ఒక్కరినీ రెగ్యులర్ చేయాలి..లేదంటే కాంట్రాక్టు ఉద్యోగులతో పాటు అందరి తరపున న్యాయపోరాటం చేపడుతాం. వైసీపీ ప్రభుత్వం వచ్చాకే నేలటూరులోని థర్మల్ పవర్ ప్రాజెక్టులో నష్టాలు ఎందుకు వస్తున్నాయి. ఇప్పటికే కనీసంలో కనీసంగా వెయ్యి కోట్లు పోగేసుకున్న తోడేరు తోడేలుకి ఇంకా ఆశచావలేదు. ఉత్తరాంధ్రను నాశనం చేస్తున్న విజయసాయిరెడ్డి ఇక్కడ కూడా తన వియ్యంకులతో నాలెడ్జ్ కంపెనీ పేరు పెట్టి వ్యాపారం చేస్తున్నారు. నాసిరకమైన 9 లక్షల టన్నుల బొగ్గును తెచ్చి ప్లాంటును షట్ డౌన్ చేసే పరిస్థితి తెచ్చారు. మట్టిమషానంతో కూడిన బొగ్గు కారణంగానే దామోదరం సంజీవయ్య థర్మల్ ప్లాంటుకు రూ.700 కోట్ల నష్టం వచ్చింది. ఏట్లో దొరికే ఇసుక నుంచి జెన్ కో ప్లాంటు వరకు ప్రతి దాన్నీ దోపిడీ వనరుగా మార్చుకున్నారు. మద్యం సీసాలపై కమీషన్లు వసూలు చేసిన తరహాలోనే ఆక్వారంగంపైనా చట్టాల పేరుతో అజమాయిషీ చేస్తున్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్టును అదానీ చేతిలో పెడితే ఊరుకోబోము.. ఆ ఫలితాన్ని జగన్మోహన్‌రెడ్డి అనుభవించక తప్పదు. శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్రాజెక్టు పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం.మోహన్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బొమ్మి సురేంద్ర, సన్నారెడ్డి సురేష్ రెడ్డి, పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, మూలం రమేష్, గోగుల శ్రీనివాసులు, కత్తి శ్రీనివాసులు, గడ్డం అంకయ్య, కిన్నెర కుమార్, పి.యానాదయ్య, పెడకాల కాంతారావు, ఆదిలక్ష్మి, ఆదిశేషయ్య, అనిల్, రవీంద్ర, సునీల్, నక్కా మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగులను నయవంచనకు గురిచేసిన జగన్‌రెడ్డి

● జ్యోతుల నవీన్ పాదయాత్ర



తూర్పుగోదావరి జిల్లా గోకవరం నవంబర్ 22: గిరిజన సంప్రదాయ నృత్యాలతో కోయ డాన్సులు కొమ్ము డాన్సెలు మాల మాటీల కార్రసాములు తీన్మార్ డాన్స్‌లతో మహిళలు పసుపు చీరలు కట్టుకుని అశేష జనవాహిని మధ్య గోకవరం టౌన్‌లో పాదయాత్రకు ఘన స్వాగతం అందించారు. నిరుద్యోగులను నైవంచనకు గురిచేసిన జగన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు మైనార్టీ యువతకు కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇవ్వాల్సిందేనని నిరుద్యోగ యువతను నైవంచనకు గురి చేసిన పాపం వైసీపీ దేనని గత ప్రభుత్వంలో ఇచ్చిన 2,000 రూపాయలు నిరుద్యోగ భృతి కూడా తీసివేసి నిరుద్యోగులపొట్ట కొట్టారని అన్ని కులాల నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలని బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఐదో రోజు జ్యోతుల నవీన్ పాదయాత్ర తంటి కొండ నుండి బయలుదేరి ఎరకలదిబ్బ, గోకవరం టౌన్‌లో అశేష జన స్పందనతో ముందుకు సాగింది. సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జ్యోతుల నెహ్రూ శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు గోకవరంలో 14 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసి ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ప్రజలకు దాహార్తి తీర్చిన ఘనత తమకే చెందుతుందని ఈ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా ఎక్కడ ఒక తట్ట మట్టి కూడా వేసిన పాపాన పోలేదని ఆయన ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విచ్చుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మంగ రౌతు రామకృష్ణ, కన్నబాబు, పాలూరి బోసుబాబు, బదిరెడ్డి అచ్చన్న దొర, బదిరెడ్డి బాబి, పోసిన ప్రసాద్, బత్తుల సత్తిబాబు, గునిపే భరత్, ఈది అశోక్, పులపర్తి బుజ్జి, చింతల రామకృష్ణ, రాయవరపు శ్రీను, చిటికెల పాండు, మోర్తా చిట్టి బాబు, అచంట రాజు, చిటికెల పాండు, ద్వారపూడి శ్రీను, మేడిశెట్టి వీరబాబు చీకట్ల వెంకటేష్, పాలాడి శ్రీనివాసరావు, ఉంగరాల రాము, ఉంగరాల గణేష్ బత్తుల శ్రీనివాస సారంగడు( ఎస్ బాబు), మలిరెడ్డి వెంకట శ్రీధర్ (సిరి) పిల్ల అర్జున్ సారది, నాగం వెంకటపతి, గల్లా రాంబాబు, కోట పెద్ద సూరిబాబు, నారా ప్రసాద్, వేలాదిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఇదేం ఖర్మ రాష్ట్రానికి అవగాహన సదస్సు

● పాల్గొన్న టీడీపీ నేతలు



తూర్పుగోదావరి (చైతన్యరథం) నవంబరు 22: రాష్ట్రంలో దిగజారుడు రాజకీయాలు జరుగుతున్నాయని రవి రామ్ కిరణ్ గోరంట్ల పాల్గొన్నారు. ప్రభుత్వాన్ని ఎదిరించి ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. నేడు ముఖ్యంగా యువత సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజలకు తెలిసే విధంగా చేయాలని అలాగే ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న సమస్యలును అవి అనారోగ్య సమస్యలు కానీ , పారిశుధ్యం ,రోడ్డు సమస్యలు కానీ అవన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేలా చేయాలని ఆయన తెలియజేశారు. అలాగే కడియం ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్ మరియు రూరల్ మండల టిడిపి అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్ మాట్లాడుతూ క్లస్టర్,యూనిట్ మరియు బూత్ కన్వీనర్లు మన పార్టీ మనుగడకు చాలా అవసరమని, నేడు గ్రామాల్లో నిర్వహిస్తున్న బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా ఈ అవినీతి ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజలకు అర్థమయ్యేలా చేస్తున్నామని అలాగే నేడు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం యొక్క అవినీతిని వారి నాయకులకు అసమర్థత పాలనను ప్రజలకు అర్థమయ్యేలా చేయాలని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మార్ని వాసుదేవ్, గంగిన హనుమంతురావు, కడియం మండల టీడీపీ అధ్యక్షులు వెలుగుబంటి రఘురామ్,పందురి అప్పారావు, కాశీ నవీన్ కుమార్, దండమూరి ప్రసాద్, పత్తిపాటి రామారావు చౌదరి, చెల్లుబోయిన శ్రీనివాస్, అళ్ల ఆనందరావు, పుక్కల సత్తిబాబు, తలారి మూర్తి పితాని శివరామకృష్ణ, నిమ్మలపూడి రామకృష్ణ , వరగోగులు వెంకటేశ్వరరావు, ఎర్ర మౌతు ధర్మరాజు, వర్రె రాజేష్ , కోరాడ వెంకటేష్, గోరు నాగేశ్వరరావు, అళ్ల విఠల్,దాంత్మో శెట్టి శ్రీనివాస్,తాడేపల్లి నాగరాజు, దారా అన్నవరం, ఎం.ఎస్.ఆర్ శీను, శివశంకర్, పల్లా రామస్వామి, దాసరి సాగర్,, లాజర్ , బందారు సత్తిబాబు , నాగబాబు, అలంకార్ శీను శీలం గోవిందు, రొంపిచర్ల ఆంటోనీ,పల్లి సాయి వరప్రసాద్,నమ్మిన నాగ శేఖర్,బూర దుర్గా ఆంజనేయులు ఉండవల్లి బంగారు రాజు తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు బాధితుల్ని ఆదుకోవాలి

● వైకుంఠం ప్రభాకర్ చౌదరి



అనంతపురం (చైతన్యరథం) నవంబరు 22: అనంతపురం అర్బన్‌లో నిర్మిస్తున్న టవర్ క్లాక్ బ్రిడ్జి, సుభాష్ రోడ్‌లో జరిగిన అవకతవకలు, కాంట్రాక్టర్ నిర్మిస్తున్న రోడ్డు మలుపులపై కలెక్టర్‌ని కలిసిన మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి... అంతే కాకుండా విస్తరణలో తీసివేసిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహాన్ని వెంటనే ప్రతిష్టించాలి. మొన్న అనంతపురంను ముంచేసిన వరద ముంపు బాధితులను అదుకొవాలని కొరారు. వరద ప్రవాహ ప్రాంతాల్లో నిర్మిస్తున్న బిడ్జిల నిర్మాణం పనులపై అనుమానం వ్యక్తం చేస్తూ అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దేవళ్ళ మురళి, అనంతపురం మాజీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ సాకె గంపన్న, కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ శివబాల, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి స్వప్న, రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి సంగా తేజస్విని మరియు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# పయ్యావుల ఆధ్వర్యంలో ఉరవకొండలో బాదుడే బాదుడు

ఉరవకొండ (చైతన్యరథం) నవంబరు 22: బాదుడే-బాదుడు కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ మండలంలోని నింబగల్ గ్రామాలలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. జగన్‌రెడ్డి పాలనలో సామాన్యులు బతికే పరిస్థితులు లేవన్నారు.



# ఏపీ ద్రోహి సీఎం జగన్ : మాదినేని ఉమామహేశ్వరనాయుడు



కళ్యాణదుర్గం (చైతన్యరథం) నవంబరు 22: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఒక ద్రోహిగా మారి రాష్ట్రాన్నే అస్తవ్యస్తంగా మార్చారని, ఇటువంటి దోపిడీ దొంగల వైసిపి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు పేర్కొన్నారు. మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై ఉన్న ప్రజాదరణ చూసి జగన్ రెడ్డి వికృత చేష్టలు చేస్తున్నారని తెలియజేసారు. రాష్ట్రానికి ఇదేం ఖర్మ మన రాష్ట్రనికి అంటూ ప్రజల్లోకి టిడిపి వెళ్లి వారి సాదకబాధలు తెలుసుకునేందుకు ముందుకు సాగుతామన్నారు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా టిడిపి ఉండేదని, అధ్వాన్న పార్టీగా వైసిపి మారిందని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు పై ఉన్న ప్రజాదారణతో స్వచ్ఛందంగా ప్రజలు వస్తుంటే అది చూసి జగన్ రెడ్డికి, వైసిపి నాయకులకు వెన్నులో వణుకు పుట్టిందని తెలుయజేశారు.. ఈ రాష్ట్ర ప్రజలకు సీఎం జగన్ ఒక సైకోగా మారి ప్రజలకు శాపంగా మారాడు అన్నారు రాష్ట్రంలోనే అభివృద్ధి శూన్యంగా మారిందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాబోయే సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారన్నారు. ఈ వైసిపి ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


రాయలసీమ నుంచి
జగన్ రెడ్డి తరిమేసిన
కంపెనీల్లో కొన్ని..
Jio
KIA
JOCKEY
Zuari Cement
Triton
Solar


త్వరలోనే పేలనున్న
తాడేపల్లి
లిక్కర్ బాంబ్?
ఢిల్లీ మద్యం కుంభకోణం..
అరబిందో శరత్ అరెస్ట్
విజయసాయి అల్లుడికీ లింకు!
లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన విజయసాయి అల్లుడు,
శరత్ చంద్రారెడ్డిని జైల్లో కలిసిన
వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి..
ఏపి లిక్కర్ స్కాం బయటపడకుండా
చెవిరెడ్డి ద్వారా తాడేపల్లి ప్యాలెస్
రాయబారం..